WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, డిసెంబర్ 14, 2024 | సంపుటి - 21 | సంచిక 86 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఎన్నికలకు అధికారుల కసరత్తు

## పదవుల పంచాయతీ

### నేతల చుట్టు ఆశావహుల ప్రదక్షిణలు
### సర్పంచ్, వార్డుమెంబర్ పదవుల కోసం పైరవీలు

"పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఒకవైపు ఓటర్ల జాబితా తయారు, పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీల సలహాలు తదితర పనుల్లో అధికారులు నిమగ్నమైనారు. మరోవైపు సర్పంచ్, వార్డుమెంబర్ పదవులు ఆశిస్తున్న వారు తమకే మద్దతు ఇవ్వాలని మండల నాయకుల ఇళ్ళ చుట్టు ప్రదక్షిణలు మొదలుపెట్టారు."




04

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):

త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్, వార్డుమెంబర్ పదవుల కోసం అభ్యర్థుల ఎంపిక అధికార కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అధికార ప్రకటన వెలువడనప్పటికీ అధికారులు తుది ఓటర్ల జాబితా తయారు, పోలింగ్ స్టేషన్ల ఫైనలైజ్, అందుకుగాను రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్న నేపథ్యంలో జనవరి చివర లేదా ఫిబ్రవరి మాసంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఖచ్చితంగా ఉండవచ్చనే ఊహాగానాలతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు అలర్ట్ అయ్యారు.

## రూ.84 లక్షల కోట్లు..

- రానున్న పది సంవత్సరాల్లో ఆర్థిక తెలంగాణగా అభివృద్ధి
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

2లో..



హైదరాబాద్, నినాదం:

రానున్న పది సంవత్సరాల్లో తెలంగాణాను ట్రిలియన్ డాలర్ల (రూ.84 లక్షల కోట్ల) ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. కృత్రిమ మేధ, సెమీ కండక్టర్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లు చోదక శక్తులుగా ఈ అసాధారణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన వెల్లడించారు. కృత్రిమ మేధలో దిగ్గజ సంస్థ 'ఫెనామ్' హైటెక్ సిటీలో శుక్రవారం నాడు నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు.

పుష్ప.. తొక్కిసలాట ఘటనలో..

# హైడ్రామా



## అరెస్టు.. జైలు.. బెయిల్..

### అల్లు అర్జున్ అరెస్ట్.. 14 రోజుల రిమాండ్..

- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- మధ్యంతర బెయిల్ మంజూరు..
- పుష్ప హీరో అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల

**సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.**

హైదరాబాద్,డిసెంబర్ 13(నినాదం):

అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్లారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది.

▸▸తరువాయి2లో

### చట్టం తనపని తాను చేసుకు పోతుంది

- అల్లు అరెస్ట్ విషయంలో నా ప్రమేయం లేదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ స్పష్టీకరణ



2లో..

న్యూఢిల్లీ, నినాదం:

టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఘటన సంచలనంగా మారింది. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు.

## సేవలు మరిచి చిందులేసిన నర్సులు

- జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో..
- అనుమతి ఇచ్చామన్న ఆర్ఎంఓ
- విచారణకు అడిషనల్ కలెక్టర్ ఆదేశం

స్టేట్ బ్యూరో:
హైదరాబాద్, డిసెంబర్ 13:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ సమయంలో రోగులకు వైద్య సేవలు గాలికి వదిలేసిన కొందరు నర్సులు చిందులు వేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓ గదిలో ఎక్కువ సౌండ్ పెట్టి డ్యాన్స్ ప్రోగ్రాం మొదలు పెట్టారు. పేషంట్స్ ఉన్న వార్డుల మధ్యలో గల రూమ్ నుంచి సౌండ్ ఎఫెక్ట్స్ లతో అదిరిపోయిన రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆస్పత్రి ఆర్ఎంఓ సుమన్ కు ఫిర్యాదు చేశారు. సమాచారం అందగానే ఘటనపై ఆరా తీసేందుకు వెళ్లిన మీడియా సిబ్బంది ఆర్ఎంఓ సుమన్ ను వివరణ కోరగా ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా డ్యాన్స్ ప్రాక్టీస్ కు పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రిలో రోగులు ఎక్కువ లేకపోవడంతో ఖాళీగా ఉన్నారనే అనుమతి ఇచ్చినట్లు నర్సులకు వత్తాసు పలికారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..
### ఇద్దరు మావోయిస్టులు మృతి



బీజాపూర్, నినాదం:

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

▸▸తరువాయి2లో

## రూ.1800 కోట్లు తక్షణమే ఇవ్వండి

### పెండింగ్ నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి
### ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి

- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్‌లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

02



న్యూఢిల్లీ, డిసెంబర్13(నినాదం):

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్



## రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

### రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు
### ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ

2

## బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం

- మైనార్టీ హిందువుల రక్షణ బాధ్యత యూనస్ ప్రభుత్వానిదే
- లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

02

న్యూఢిల్లీ, నినాదం:

బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడుల వ్యవహారంపై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాలన్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈమేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు.

ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో

## కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

### విచారణకు గవర్నర్ ఆమోదం



2

## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు





## రూ.84 లక్షల కోట్లు..

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపడా నిపుణులైన మానవ వనరులను అందిస్తామని ఆయన తెలిపారు. ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం ద్వారా యువతలోని పూర్తి సామర్థ్యాలను వెలికితీయడంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫెనామ్ లాంటి యూనికార్న్ సంస్థలు సహాయ పడాలని ఆయన ఆకాంక్షించారు. కృత్రిమ మేథ, ఆటోమేషన్ వినియోగం ద్వారా విప్లవాత్మక మార్పులు సృష్టించడంలో ఉన్న అవకాశాలపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా హెచ్ ఆర్ నిపుణులు, చీఫ్ ఎక్స్ పీరియన్స్ అధికారులు, ఆవిష్కర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఒలింపియన్ అభినవ్ బింద్రా, ఫెనామ్ అధ్యక్షుడు, సహ వ్యవస్థాపకుడు హరి బైరెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయి కృష్ణ, ఐటీ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

## చట్టం తనపని తాను చేసుకు పోతుంది

ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన పక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది.ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాం `రతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

## సేవలు మరిచి చిందులేసిన నర్సులు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కూడా పూజలు చేశామని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకన్నారు. డ్యూటీ టైంలో ఆస్పత్రి ఆవరణలో ఇలాంటివి చేయకూడదంటూనే డ్యాన్స్ ప్రాక్టీస్ కు అనుమతులు ఇచ్చానని చెప్పారు. సమాచారం అందుకున్న వీహెచ్ పీ నాయకులు అక్కడికి చేరుకొని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములుకు ఫిర్యాదు చేశారు.విషయం తెలిసిన జగిత్యాల అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. డ్యూటీ టైంలో డ్యాన్సులు చేసిన నర్సులపై విచారణ పేరుతో కాలయాపన చేయకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించకుండా డ్యూటీ టైం లో డ్యాన్సులు చేయడం ఏంటని, అనుమతులు ఇచ్చిన వారితోపాటు డ్యాన్సులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రిలో చేరిన చికిత్స పొందుతున్న రోగుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించకుండా డ్యాన్సులు చేసిన నర్సుల పై జిల్లా అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### -ఇద్దరు మావోయిస్టులు మృతి

ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడిరచారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు. గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

## రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి



రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్టుల పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండిరగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండిరగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

**న్యూఢిల్లీ,డిసెంబర్13(నినాదం):**



రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రేట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నాతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు.సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్? పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంట రుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్? బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయనికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, నినాదం:**

నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్?పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్?పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

## ఈనెల 29న కొమరవెల్లి మల్లన్న కల్యాణం

**19 జనవరి 2025 నుంచి జాతర ప్రారంభం**
**10 ఆదివారాలపాటు కొనసాగనున్న జాతర**
**రాష్ట్ర దేవాదాయశాఖ నిర్ణయం**

చేర్యాల : సిద్దిపేట జిల్లా చేర్యాలలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరలను వైభోవంగా నిర్ణయించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో మంత్రి సురేఖ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 29 ఉదయం 10.45 గంటలకు మల్లికార్జున స్వామి వారి కల్యాణం జరగనుంది. జనవరి 19 నుంచి 10 వారాలపాటు మార్చి 23 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కల్యాణ వేదికను విశాలంగా తీర్చిదిద్దాలని ఈవోను మంత్రి సురేఖ ఆదేశించారు.



## బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం

అయితే బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నారు. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవాలని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు తీవ్ర పరిస్థితులకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగినట్లైంది. కాగా షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడిరచింది. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. బంగ్లాలోని పరిస్థితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొంది. అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని ఇప్పటికే ఆ దేశ నాయకులకు స్పష్టం చేశామని వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడిరచారు. పరిస్థితులు మెరుగుపరిచేందుకు తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

# ‘పుష్ప’ తొక్కిసలాట ఘటనలో హైడ్రామా

**మొదటిపేజీ తరువాయి**

థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ‘ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు.

**అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో**

బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకు ముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళ్తున్నామని పోలీసులు తెలిపారు.



**వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను**

చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరపు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడిరచారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడిరచారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు.

చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ బన్నీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. 'అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే మెన్షన్ చేయాలి కదా' అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. బుధవారం రోజు పిటిషన్ ఫైల్ చేశామని, క్వాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని చెప్పింది.

**ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు.**

బుధవారం పిటిషన్ దాఖలు చేసి, నెంబర్ అయినా.. కోర్టు సిబ్బంది బిజీగా ఉండడం వల్ల లిస్టులోకి రాకపోయి ఉండొచ్చని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు లంచ్ మోషన్ పిటిషన్ విచారించాలనడం సరైనది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టును కోరారు. అయితే, పోలీసుల నుంచి వివరాలు సేకరించిన తర్వాతే కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వ న్యాయవాది.. న్యాయస్థానానికి తెలిపారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయస్థానం బన్ని పిటిషన్‌పై విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది. ఇదిలా వుంటే సినీ నటుడు అల్లు అర్జున్‌పై నమోదైన కేసు మరో మలుపు తిరిగింది.

**తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్త భాస్కర్ స్పందించారు.**

ఈ కేసును విత్ డ్రా చేసుకుంటానని తెలిపారు. అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ‘నా కుమారుడు 'పుష్ప 2' సినిమా చూస్తానంటేనే సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లా. ఇందులో అల్లు అర్జున్ తప్పేం లేదు. ఆయన్ను అరెస్టు చేయనున్నట్టు పోలీసులు నాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రిలో ఉన్న నేను ఫోన్‌లో అరెస్టు వార్త చూశా. కేసు విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా‘ అని భాస్కర్ ఓ వీడియోలో పేర్కొన్నారు.

## అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తే..
# ఇప్పుడు కైలాసం చూపిస్తున్నారు..
### చంద్రబాబు పాలనపై వైఎస్ షర్మిల సెటైర్లు



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వ సారథ్యంలో చంద్రబాబు నాయుడు అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్థ రహితం"గా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఆరు నెలల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని.. మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవని అన్నారు. మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారని పేర్కొన్నారు. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేకుండా చేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు అవిగో , ఇవిగో అంటున్నారు.. స్కూల్‌కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారని అన్నారు. రైతుకి 20 వేల సాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖీభవ చేశారని విమర్శించారు. ప్రతి నెల 1500 రూపాయలు ప్రతి ఆడబిడ్డకు ఇస్తామన్నారని.. ఆడబిడ్డ నిధి ఎక్కడో అడ్రెస్ లేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అంటే పండుగలు, పబ్బాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 12న తొలి సంతకం పెట్టిన %ఇుాజ% నోటిఫికేషన్ కే ఇప్పటికీ దిక్కులేదని.. ఉచిత ఇసుక పథకంలో ఉచితం ఎక్కడా లేదని చెప్పారు బాబు 6 నెలల పాలన ఎలా ఉందో సోషల్‌మీడియా వేదికగా వివరించారు. "మండలానికి 3 మద్యం షాపులు.. 30 బెల్టు షాపులు. అభివృద్ధిలో 3 మాటలు 30 గ్రాఫిక్స్ డిజైన్లు".. మొదటి 5 ఏళ్లలో అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు మళ్ళీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారని షర్మిల సెటైర్ వేశారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కాస్త " బాబు షూరిటీ వడ్డింపులకు గ్యారెంటీ " లా మారిందని ఎద్దేవా చేశారు. వచ్చిన 6 నెలల్లోనే 17500 కోట్ల రూపాయలు జనం నెత్తిన వేశారని.. క్వాలిటీ మద్యం అంటూనే.. ధరలు పెంచి జనాలను పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆర్థిక భారంపై మా తప్పేం లేదంటూనే జనం నెత్తిన మోపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు సంగతి ఏంటి అని అడిగితే.. చంద్రబాబు ఇప్పటికీ చెప్తున్న సమాధానం..రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది.. వైసిపి వాళ్ళు 5 ఏళ్లు అడవి పందుల్లా మేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. గాడిలో పెట్టాలి అంటున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. వైసీపీ 5 ఏళ్ల పాలన దోపిడీ పాలన. దొంగల పాలన అనేది నిజమేనని అన్నారు. నేల, నీరు, ఖనిజం , ఒకటేంటి.. కన్ను పడిందల్లా కాజేశారని విమర్శించారు. వాళ్ళు తిన్నారు కాబట్టే.. జనాలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. మీరేదో ఉద్ధరిస్తారని మీకు పట్టం కడితే మీరు చేసేది ఏంటని ప్రశ్నించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టరా? అని నిలదీశారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ.. గత ప్రభుత్వ తప్పిదాలను అడ్డుపెట్టుకుంటూ.. 6 నెలలు కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు అని సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాలన్నారు.

## విద్యార్థుల ఆహార భద్రతపై
# ప్రత్యేక దృష్టి సారించాలి
### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. చలికాలం ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ఎం భారతి, బి జ్యోతి నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జక్లేర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపు ను పరిశీలించారు. నిత్యావసర సరుకులు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు. గుడిగండ్ల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన కమిషన్ బృందం కూరగాయలు( కర్రీ) ఇంకాస్త మెరుగ్గా, రుచికరంగా ఉండాలని సూచించారు. కోడి గుడ్లను ఉడికించిన అరగంట లోపు విద్యార్థులకు ఇవ్వాలన్నారు. కూరగాయలు, పప్పులో పోపు గింజలు ఉండేలా చూడాలన్నారు. వంటకు వినియోగించే నీటిని పరిశీలించి, నీళ్ల ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు తిని రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని హెచ్‌ఎం ను ఆదేశించారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కమిషన్ బృందం జక్లేర్ జెడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆ పాఠశాలలో వంటగదిని చూసి వంటకు ఉపయోగిస్తున్న ఫామ్ ఆయిల్ కు బదులు బ్రాండ్ కలిగిన నూనె ను వినియోగించాలని, అల్లం సరిగ్గా లేదని వెంటనే మార్చాలని చెప్పారు. ఎన్ని సంవత్సరాల నుంచి పాఠశాలలో వంట చేస్తున్నారని ఏజెన్సీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కూరగాయలు, పప్పులో పోపు గింజలు లేకపోవడంపై కమిషన్ బృందం అసహనం వ్యక్తం చేశారు. తమకు మధ్యాహ్న భోజనం లో గిట్టుబాటు కావడం లేదని కమిషన్ బృందం సభ్యులకు వంట ఏజెన్సీ నిర్వాహకులు చెప్పడంతో గిట్టు బాటు కాకపోతే ఏజెన్సీ నుంచి తప్పుకోవాలని సభ్యులు సున్నితంగా హెచ్చరించారు. గిట్టు బాటు కాకుండా 20 సంవత్సరాల నుంచి ఎలా వంట చేస్తున్నారని నిర్వాహకులను నిలదీశారు. ముందుగా కర్రీ వడ్డించి, తర్వాత పప్పు వేయాలని ఏజెన్సీ నిర్వాకులకు సూచించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులను కూర్చోబెట్టి పోపు గింజల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. మెస్ కమిటీ పిల్లల కంటే ముందు ఉపాధ్యాయులే భోజనాన్ని కృషి చూడాలని, అంతా బాగుందని ధ్రువీకరించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని బృందం సభ్యులు ఆదేశించారు. నారాయణపేటలో ఇటీవల అన్నంలో పురుగులు వస్తే ఆ అన్నం ను పారబోసి మళ్లీ తాజాగా వంట చేసి వడ్డించిన విషయాన్ని ఈ సందర్భంగా కమిషన్ బృందం గుర్తు చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే, భోజనం బాగా లేకపోతే కాగితంలో రాసి ఫిర్యాదుల పెట్టెలో వేస్తారని, నేరుగా ఉపాధ్యాయులకు తమ సమస్యలను తెలిపేందుకు విద్యార్థులు భయ పడే ఆస్కారం ఉందన్నారు. కంప్లేట్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను పాఠశాల హెచ్‌ఎం చూడవద్దని, ఎంఈఓ, ఆ పై స్థాయి అధికారులు చూస్తారని వారు తెలిపారు. అనంతరం బృందం సభ్యులు మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ వంటకు తెచ్చిన కూరగాయలను పరిశీలించారు. సగం కోసి పెట్టిన కాయగూరలను వంటకు వినియోగించ రాదని చెప్పారు. పాఠశాల స్టోర్ రూమ్ లోని బియ్యం, నిత్యవసర సరుకుల నాణ్యతను చూశారు. వంట సరుకులను ఎన్ని రోజులకు ఓసారి తీసుకొస్తారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయి వారితో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన కమిషన్ సభ్యులు వంటల్లో ఉప్పును సరైన మోతాదులో వేయాలని సూచించారు. టమాటా చారు రుచిగా లేదని, ఇకపై కర్రీలు, పప్పు, సాంబారు రుచికరంగా వండి వడ్డించాలని సూచించారు. పిల్లల ఆహార భద్రతలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. భోజనం చేస్తున్న విద్యార్థినుల హిమో గ్లోబిన్ ( హెచ్. బి ) ఎంత ఉందని ఒకరిద్దరిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో హెచ్. బీ స్థాయిని పెంచేలా సరైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో శుక్రవారం మెనూ ప్రకారం గుడ్డు వడ్డించాలని కానీ గుడ్లు ఎందుకు ఇవ్వడంలేదని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. గుడ్లను సరఫరా చేసే ఏజెన్సీ సభ్యులు వారం రోజులుగా తమకు గిట్టు బాటు కావడం లేదని గుడ్లను సరఫరా చేయడం లేదని ప్రిన్సిపల్ తెలపడంతో స్పందించిన కమిషన్ సభ్యులు వెంటనే గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులకు చెప్పి సమస్యను వెంటనే పరిష్కరించి పాఠశాలకు గుడ్ల సరఫరాను ప్రారంభింపజేయాలని ఆర్డీవో రామ్ చందర్ ను ఆదేశించారు. పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు చెప్పారు. తర్వాత ఎల్లమ్మ కుంటలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకు న్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్‌కు సూచించారు. కేంద్రంలో ఒకరిద్దరు పిల్లల బరువును పరిశీలించారు. గత నెలలో వచ్చిన బరువు కంటే ప్రస్తుతం వచ్చిన బరువు తక్కువ ఉండడంపై కార్యకర్తను నిలదీశారు. పిల్లల బరువు పెరిగేలా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కేంద్రానికి పాలు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ గురించి తెలుసుకున్నారు. సిడిపివోలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాల పనితీ రును, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకో వాలని ఆదే శించారు. చివరగా కమిషన్ బృందం మక్తల్ గంజి రోడ్ లోని రేషన్ దుకా ణాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్‌ను, దుకాణంలో ఉన్న బియ్యాన్ని పరిశీలిం చారు. అంతోదయ కార్డులు ఎన్ని ఉన్నాయని డీలర్ ను అడిగి తెలుసు కున్నారు. రేషన్ దుకాణం బయట స్టాక్ వివరాలతో పాటు రెవిన్యూ అధికా రుల ఫోన్ నంబర్లను రాసి బోర్డు పెట్టాలన్నారు. రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనే దళారులపై కూడా దృష్టి పెట్టి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అనుబంధము 4 (రూల్ 8(1))
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
**ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ ఆఫీస్: ఎడెల్‌వైస్ హౌస్, సిఎస్‌టి రోడ్ ఎదురుగా, కలీనా, ముంబయి-400098.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** ("EARC")వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 10.06.2022**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీత మరియు హామీదారులు/తనఖాదారులు/సహ-రుణగ్రహీతలు: శ్రీ కాకి పవన్ కుమార్ మరియు శ్రీమతి కాకి జ్యోతి** వారిని నోటీసులో తెలిపిన **రుణ ఖాతా నెం. AHA00780N & AHA00997N** లకు సంబంధించి రుణ బకాయి మొత్తం **రూ. 44,01,796.55 (రూపాయలు నలభై నాలుగు లక్షల ఒక వెయ్యి ఏడు వందల తొంభై ఆరు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే)**లను పైన పేర్కొన్న నోటీసుకు సంబంధిత క్రెడిట్ సదుపాయానికి వ్యతిరేకంగా పేర్కొన్న తదుపరి వడ్డీతో పాటు ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు మొదలైనవి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. పైన పేర్కొన్న నోటీసు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతకు EARC ద్వారా అందించబడింది.
**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ ("IBL")** (అసలు రుణదాత) పైన పేర్కొన్న రుణగ్రహీతలు/రుణ ఖాతాకు వ్యతిరేకంగా ఉన్న మొత్తం బకాయి రుణాన్ని అంతర్లీన సెక్యూరిటీలతో పాటు **ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("EARC")** కు SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం బదిలీ చేసినట్లు రికార్డు ఉంది. ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, కంపెనీల చట్టం, 1956 నిబంధనల ప్రకారం స్థాపించబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI చట్టం, 2002") సెక్షన్ 3 ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)లో అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజిస్టర్ చేయబడింది. దీని రిజిస్టర్డ్ ఆఫీస్ ఎడెల్‌వైస్ హౌస్, 1వ అంతస్తు, ఆఫ్ సిఎస్‌టి రోడ్ కలీనా, ముంబై 400098లో ఉంది. ఇది "EARC TRUST SC-420" ట్రస్టీగా వ్యవహరిస్తోంది. ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (EARC)కి రుణం/ఆర్థిక ఆస్తుల బదిలీ కారణంగా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (IBL) స్థానంలోకి వచ్చింది మరియు మొత్తం బకాయిలను వసూలు చేయడానికి మరియు సెక్యూరిటీని అమలు చేయడానికి అర్హత పొందివుంది.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం **10.06.2022** నాటి నోటీసు ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (12) ప్రకారం నియమించబడిన ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **09 డిసెంబర్ 2024**న క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/చరాస్తులను స్వాధీనం చేసుకున్నారు.
రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలు ఈ ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా వ్యవహారాలు **"EARC TRUST SC-420" ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఎడెల్‌వైస్)** యొక్క ఛార్జీకి లోబడి **తేది: 24.05.2022** నాటికి **రూ. 44,01,796.55 (రూపాయిలు నలభై నాలుగు లక్షల ఒక వెయ్యి ఏడు వందల తొంభై ఆరు మరియు పైసలు యాభై ఐదు మాత్రమే)** మొత్తం, పైన పేర్కొన్న నోటీసులో సంబంధిత క్రెడిట్ సౌకర్యంపై పేర్కొన్న తదుపరి వడ్డీతో పాటు ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు మొదలైన వాటి క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరుతున్నారు.
పైన పేర్కొన్న ఖాతాకు సంబంధించి కంపెనీకి తనఖా పెట్టబడి/ కేటాయించబడి/ ఛార్జ్ చేయబడి మా కంపెనీచే స్వాధీనం చేసుకొనబడిన ఆస్తుల వివరాలు క్రింద ఇవ్వబడినాయి.

**స్థిరాస్తి వివరణ**

మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ, కమలా బాయి కాలనీ, బ్లాక్-ఎ వద్ద సర్వే నెంబ. 187, 188 మరియు 189లలో మొత్తం 210 చ॥గ॥ల నుండి 160 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 20 భాగములో గల ఇం.నెం. 1-54/7/2 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం వైపు:** 40' వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** పొరుగువారి భూమి, **తూర్పు వైపు:** ప్లాట్ నెం. 20 భాగము, **పడమర వైపు:** ప్లాట్ నెం. 20 భాగము.

**తేది: 09.12.2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఎడెల్‌వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
("EARC TRUST SC-420" యొక్క ట్రస్టీ)

Edelweiss
Asset Reconstruction

### ఎర్రగడ్డ డివిజన్ సమస్యల పరిష్కారం కోసం
## డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోసిన్ కోఆర్సీ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని తార్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఎర్రగడ్డ డివిజన్‌లోని జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ సంబంధిత పలు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు, ఇందులో భాగంగా, స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్పందిస్తూ, ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, తక్షణమే ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ మోసిన్ కోర్షి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు ఎర్ర కృష్ణ, మహమ్మద్ షాభి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై గంపెడు ఆశలు...!
## ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 9,02,899 దరఖాస్తులు...



**కోదాడ, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల కోసం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 లక్షలా 2 వేలా, 899 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది ప్రారంభంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లకు ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ రూపొందించింది. ఈ యాప్ ద్వారా దరఖాస్తుదారు బిపిఎల్ వర్గం, ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం, చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫొటో, ఇంటి పరిస్థితిపై లోపల, బయట ఫొటోలు, అలాగే కొత్తగా నిర్మించదలిసిన పెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్లో లో అప్లోడ్ చేసే విధంగా సంసిద్ధం చేస్తున్నారు. దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలిస్తారు. పంచాయతీ కార్యదర్శి, వార్డ్ అధికారులు లేనిచోట టీఎ లేదా ఇతర నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించనున్నారు.

**నల్గొండ జిల్లాలో మొత్తం 4,31,831...**

నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల 60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 7,1626, మొత్తం 4,31,831 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,09,068 ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకోసం సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2,50,684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58,378 జిల్లాలో మొత్తం 3,09,068 లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ జిల్లాలోని 475 గ్రామపంచాయతీలు, పరిధిలలో పంచాయతీ సెక్రెటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ తేజస్వి నందులాల్ పవార్ ఆదేశాలు జారీ చేశారు. ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని పేర్కొన్నారు..

**భువనగిరి జిల్లాలో లక్షా 62 వేల దరఖాస్తులు...** భువనగిరి యాదాద్రి జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఆరు మున్సిపాలిటీలలో, 17 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్ష 62,000 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారు.

**నియోజకవర్గానికి 3000 ఇందిరమ్మ ఇండ్లు...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, భువనగిరి యాదాద్రిలో రెండు నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవర్గానికి 3 వేల ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్టు ఇటీవల మంత్రులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రారంభించిన 'ఇందిరమ్మ ఇండ్లు' యాప్‌ను పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు డౌన్లోడ్ చేసుకున్నారు. ఈ యాప్‌లో దరఖాస్తుల పూర్తి సమాచారం నమోదు చేసేందుకుగాను వారు ఇంటింటి బాట పట్టారు.

**యాప్లో నిక్షిప్తం...**

యాప్లో ఉన్న దరఖాస్తు దారుని ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ఫొటోను తీస్తున్నారు. ఇంటి లోపలి భాగం, పైభాగం ఫొటోలను యాప్లో అప్లోడ్ చేస్తున్నారు. దరఖాస్తుదారు ఇంటి నిర్మాణానికి స్థలం ఉంటే ఫొటో సేకరిస్తున్నారు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్ ఫొటో తీస్తున్నారు. గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా లబ్దిపొందారా అనే వివరాలు సేకరిస్తున్నారు. అయితే దరఖాస్తుదారులు మొబైల్ నెంబర్, కరెంట్ బిల్లు, ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థలానికి సంబంధించిన ఫొటో, డాక్యుమెంట్లను యాప్లో అప్లోడ్ చేస్తున్నారు. వీటి తోపాటు విచారణ సమయంలో లబ్దిదారుడికి మూడు, నాలుగు చక్రాల వాహనాలు, ట్రాక్టర్, వ్యవసాయ పరికరాలు ఉన్నాయా, లేవా? అనేవి పరిశీలిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారా..? ఆస్తి పన్ను చెల్లిస్తున్నారా ? దాంతో పాటు గతంలో ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు మంజూరు అయిందా అనే వివరాలను సమగ్రంగా సేకరించనున్నారు. అదేవిధంగా దరఖాస్తు దారుడు తప్పని సరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాల్సి ఉంటుంది. స్వంత స్థలం ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, సాదా బైనామా, గవర్న మెంట్ ఇచ్చిన పట్టా పేపర్లు వున్న వారు అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా స్వంత ఇల్లు లేకుండా.. సొంత స్థలం ఉన్న వారు అర్హులు. లబ్దిదారుడు స్థానిక నివాసి అయ్యి ఉండాలి. పట్టణంలో ఉన్న వారు ఖాళీ స్థలం కలిగి ఉండాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా గ్రామాలలో స్థలం ఉండి పట్టణంలో ఇంటి కోసం దరఖాస్తు చేస్తే అనర్హులు అని తెలిపారు. పూరి గుడిసె, పెంకుటిల్లు, రేకుల ఇల్లు, సిమెంట్ గోడలు ఉండి స్లాబ్ లేకుండా వున్న ఇల్లు వారు కూడా అర్హులేనని అధికారులు పేర్కొంటున్నారు. అద్దె ఇండ్లలో వున్నవారు, అవివాహిత స్త్రీలు, విడోలు అర్హులని తెలిపారు. ఇల్లు లేకుండా స్థలము వున్నవారు అర్హులని అదేవిధంగా దరఖాస్తు చేసిన లబ్దిదారుని ఇంటిలో కుటుంబ సభ్యుల ఎవరిపేర డాక్యమెంట్లు వున్న వారు కూడా అర్హులేనని జిల్లా అధికారులు తెలిపారు. లబ్దిదారుల గుర్తింపులో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో వార్డుల్లో వార్డు అధికారి ద్వారా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే అంశాల ఆధారంగానే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు అనే విషయం తేలనున్నది. దాని ఆధారంగా ఇంటి నిర్మాణానికి మంజూరు చేయనున్నారు.

**రేషన్ కార్డు ఉన్నచోటనే ఇల్లు...**

గ్రామీణ ప్రాంతాల వారు బతుకుదెరువు కోసం పట్టణాలకు వెళ్లి అక్కడ జీవనం కొనసాగిస్తున్నారు. పదేండ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించలేదు. గతంలో తీసుకున్న రేషన్ కార్డులు ఉన్న లబ్దిదారులకే రేషన్ కార్డు ఉన్న ప్రాంతంలోనే ఇంటి స్థలం ఉంటే వాటి వివరాలు ఈ యాప్ నమోదు చేసే విధంగా రూపొందించినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గ్రామాలలో ఎవరైనా ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు పేర్కొంటున్నారు.

### అల్లు అర్జున్‌కు ఒక న్యాయం..
## చంద్రబాబుకు ఒక న్యాయమా..
### బన్నీ అరెస్టుపై నిలదీసిన కేఏ పాల్



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని.. లేకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. తొక్కిసలాట జరిగిందని అల్లు అర్జున్‌ను అరెస్టు చేశారు సరే.. చంద్రబాబు పొలిటికల్ ర్యాలీలు నిర్వహించినప్పుడు ఎంతోమంది చనిపోయారని.. అప్పుడు ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కేఏ పాల్ ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు ర్యాలీ నిర్వహిస్తే 8 మంది మరణించారు.. గుంటూరులో ముగ్గురు చనిపోయారు.. గోదావరి పుష్కరాల సమయంలో చంద్రబాబు స్టంట్ చేసినప్పుడు తొక్కిసలాట జరిగి 23 మంది చనిపోయారని గుర్తుచేశారు. అప్పుడు చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారా? ఆయన్ను స్టేషన్‌కు తీసుకొచ్చారా? ఆయన్ను విచారించారా? అని నిలదీశారు. పవర్ పొలిటికల్ లీడర్‌ల విషయంలో ఒకలా.. సాధారణ ప్రజలు, నటుల విషయంలో మరొకలా వ్యవహరిస్తారా? అని కేఏ పాల్ మండిపడ్డారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆయన్ను రిలీజ్ చేయాలని.. ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. పొలిటికల్ కరప్షన్‌ను అంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## అల్లు అర్జున్ అరెస్ట్‌లో చంద్రబాబు హస్తం : లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వెనుక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హస్తం ఉందని వైసీపీ నాయకురాలు, మాజీ సీఎం ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి ఆరోపించారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు, హీరోయిన్ రష్మిక వచ్చారు. ఈ సందర్భంగా సినిమాను చూడటానికి వచ్చిన అభిమానులు, ప్రేక్షకుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు థియేటర్ యజమానితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. కాగా ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై కూడా కేసు నమోదు కావడంతో శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి అరెస్టు చేశారు. ఈ విషయంపై లక్ష్మీపార్వతి స్పందించారు. చంద్రబాబు నాయుడు పుష్కరాలకు, కందుకూరుకు వెళ్లినపుడు తొక్కిసలాటలో ఎంతో మంది చనిపోయారని గుర్తు చేశారు. ఈ లెక్కన చంద్రబాబు నాయుడును పోలీసులు ఎన్ని సార్లు అరెస్ట్ చేయాలని అన్నారు. చంద్రబాబు నాయుడును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.

సంపాదకీయం



## ప్రార్థనా స్థలాల చట్టంపై
# పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మధుర లోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది.

ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# శభాష్ గుకేశ్....కల నిజమైంది!

**చెన్నైకి చెందిన పద్దెనిమిదేళ్ల గుకేశ్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అవతరించాడు. దొమ్మరాజు ఇప్పుడు ప్రపంచ చెస్ కింగ్. సింగపూర్ లో జరిగిన టోర్నీలో హోరాహోరీగా సాగిన 14వ రౌండ్ లో డిఫెండిరగ్ ఛాంపియన్ డిరగ్ లిరెన్‌ను ఓడిరచాడు. గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఇప్పుడు దేశం మొత్తం ఈ కుర్రాడి గురించే మాట్లాడుకుంటోంది. గుకేశ్‌కి ఇది తొలి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్. గెలిస్తే ఏం చేస్తారని సింగపూర్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'నాకు తెలియదు, ముందుగా సంతోషిస్తాను' అని బదులిచ్చారు గుకేశ్ .**




మరోవైపు, ఢల్లీ నుంచి గల్లీ వరకు గుకేశ్‌పై అభినందనల వర్షం కురుస్తోంది. ఆయన సాధించిన విజయం చారిత్రకం, అసాధారణం అన్నారు ప్రధాని మోడీ. అతను దేశం గర్వపడేలా చేశాడని.. ఈ విజయం చెస్‌లో శక్తిమంతమైన దేశంగా భారత ముద్రను చాటిందని అభినందించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అతిపిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకోవడం ద్వారా దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారు. ఆయన తెలుగువాడు కావడం గర్వకారణం. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన తొలివ్యక్తిగా గుకేశ్ నిలిచారు. అతడి ఘనతను యావత్తు దేశం ఆస్వాదిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇంకా ఈ జాబితాలో అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఏపీ
గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్ గుకేశ్ కు అభినందనలు తెలిపారు.
గుకేశ్ తండ్రి పేరు రజనీకాంత్, ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేసేవారు. కుమారుడికి చెస్‌పై ఉన్న ఆసక్తిని గమనించిన రజనీకాంత్ 2017లో వైద్య వృత్తిని విడిచిపెట్టారు. గుకేశ్ తల్లి డాక్టర్ పద్మకుమారి మద్రాసు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్.

**గుకేశ్ కుటుంబంలో మార్గనిర్దేశర చేయడానికి లేదా ఇన్‌స్పైర్ చేయడానికి చెస్ ప్లేయర్స్ ఎవరూ లేరు, అయినా కూడా ఆటపై అతనికున్న అభిరుచి ఇంత దూరం తీసుకువచ్చింది.**

మొదటగా ఇంట్లో వారితో చెస్ ఆడటం ప్రారంభించారు గుకేశ్ . అక్కడే బేసిక్స్ నేర్చుకున్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పని ముగించుకొని తండ్రి స్కూలుకు వచ్చేంత వరకు ఖాళీగా ఉండకూడదని పాఠశాల తర్వాత చెస్ ప్రాక్టీస్ సెషన్ కోసం పేరు నమోదు చేసుకున్నారు గుకేశ్ . అతని ప్రతిభను గుర్తించిన కోచ్ అతనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అతనికి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి మద్దతు లభించింది. స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించారు. బహుమతులు గెలుచుకున్నారు.. 2015లో గోవాలో జరిగిన నేషనల్ స్కూల్స్ చాంపియన్‌షిప్‌ను గెలుపొందిన గుకేశ్, ఆ తర్వాత రెండేళ్లపాటు టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. 2019 జనవరిలో అతను గ్రాండ్‌మాస్టర్ గౌరవం పొందాడు. భారత్‌లో ఈ ఘనత సాధించిన అతి
పిన్న వయస్కుడు గుకేశ్ . చెస్ ర్యాంకింగ్స్‌లో ఇండియా నుంచి రెండో స్థానంలో ప్రపంచవ్యాప్తంగా ఐదో స్థానంలో ఉన్న గుకేశ్, ఎలో ర్యాంకింగ్స్‌లో 2,750 పాయింట్లను అధిగమించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. గుకేశ్ 2016లో కామన్వెల్త్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్‌లో 2018 అండర్`12 ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. 2021లో గుకేశ్ యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో స్వర్ణం సాధించాడు, అక్కడ అతను మాగ్నస్ కార్ల్‌సెన్‌తో పోటీ పడ్డాడు. ఫ్రాన్స్‌లో కేన్స్ ఓపెన్ 2020, నార్వేజియన్ మాస్టర్స్ 2021, స్పెయిన్‌లో మెనోర్కా ఓపెన్ 2022, ఎలైట్ నార్వే గేమ్స్ 2023తో సహా 10 ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్నాడు గుకేశ్ .

# పదవుల 'పంచాయతీ'

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్, వార్డుమెంబర్ పదవుల కోసం అభ్యర్థుల ఎంపిక అధికార కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అధికార ప్రకటన వెలువడనప్పటికీ అధికారులు తుది ఓటర్ల జాబితా తయారు, పోలింగ్ స్టేషన్ల ఫైనలైజ్, అందుకుగాను రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తున్న నేపథ్యంలో జనవరి చివర లేదా ఫిబ్రవరి మాసంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఖచ్చితంగా ఉండవచ్చనే ఊహాగానాలతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు అలర్ట్ అయ్యారు. నాయకులు తమ కంటె ముందుగా ఇతరులకు మాట ఇస్తారనే ఉద్దేశ్యంతో మెయిన్ లీడర్ల నుంచి హామీ కోసం వారి ఇళ్ళ చుట్టు ఆశావహులు, వారి మద్దతుదారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తమకే అవకాశం ఇవ్వాలని నాయకులను ప్రాధేయపడుతున్నారు.

**పంచాయతీలపై గురిపెట్టిన ఎమ్మెల్యేలు**

గ్రామపంచాయతీ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. సర్పంచ్ పదవుల కోసం ఆశావహులు నాయకుల చెంతకి ఉరుకులు పరుగులు తీస్తున్నారు. ఇల్లందు, పినపాక,




అశ్వారావుపేట నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. కనుక గ్రామపంచాయతీ ఎన్నికల బాధ్యత వారే తీసుకుంటారు. ఆయా నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికల వ్యవహారం అంతా స్థానిక ఎమ్మెల్యేల కనుసైగల్లో జరుగనుంది. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే లేనప్పటికీ స్థానిక నాయకుల సమన్వయంతో సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక సజావుగానే జరిగే అవకాశాలు ఉన్నాయి. పంచాయతీ ఎన్నికల్లో సమర్థులను నిలబెట్టి ఎక్కువ పంచాయతీలు గెలవాలని ఇప్పటికే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వాలకు సూచించినట్లుగా సమాచారం.

**భద్రాచలంలో పెత్తనం వెంకట్రావుకా ? వీరయ్యకా ?**

భద్రాచలం నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికల పెత్తనం
ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి ఉంటుందా లేక ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి ఉంటుందా అనేది పార్టీ క్యాడర్‌లో చర్చనీయాంశమైంది. మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకే పంచాయతీ సమరం బాధ్యతలు దక్కినా భద్రాచలంలో నాయకత్వ పోరు అంతుచిక్కడం లేదు. వీరయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పార్టీ వన్ మ్యాన్ ఆర్మీ అన్నట్లుగా నడిచింది. ఆయన ఎమెల్యేగా ఓడినా పార్టీ ఆయనకే ప్రాధాన్యత ఇచ్చింది. అయితే బిఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరడంతో
వీరయ్యకి చిక్కులు వచ్చి పడ్డాయి. పార్టీ పట్ల అంకితభావం కలిగిన వీరయ్యకి రేవంత్ రెడ్డి సర్కార్ ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించింది. అయినప్పటికీ భద్రాచలంలో తెల్లం మాటే నడుస్తోందనే టాక్ వినిపిస్తోంది.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి పొదెం వీరయ్య వీర విధేయుడుకాగా, మంత్రి పొంగులేటికి తెల్లం వెంకట్రావు ప్రధాన అనుచరుడు. దీంతో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాజకీయం తెల్లం, పొదెం వర్గాల నడుమ నువ్వా నేనా అన్నట్లుగా ఉంది తన అనుచరులకు పార్టీ, నామినేటెడ్


మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య


భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

పదవులు ఇప్పించడానికి తెల్లం, పొదెంలు పోటీపడుతున్నారు. భద్రాచలం ఏఎంసీ చైర్మన్ పదవిని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తన సోదరి తెల్లం సీతమ్మకి ఇప్పించుకోగా, చర్ల ఏఎంసీ చైర్మన్ పదవిని పొదెం వీరయ్య తన అనుచరులకు ఇప్పించే పనిలో పడ్డారు. ఇలా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఇద్దరు రాజకీయ ఆధిపత్యం కోసం అధినాయకత్వంపై వత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల పెత్తనం (సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక బాధ్యత) ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి ఉంటుందా లేక మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి ఉంటుందా అనేది తెలియడం లేదు. దీంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే వారు ఇద్దరు నేతల ముఖ్య అనుచరుల చెంతకు పరుగులు తీస్తున్నారు. స్థానిక నేతల మద్దతు కోసం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించడంతో లీడర్ల ఇళ్ళ వద్ద రాజకీయ సందడి నెలకొంది.

# రచయితగా రాణిస్తున్న "కామిడి"

**- మూడువేల వ్యాసాలు రాసిన చరిత్ర ఆయనదే**
**- అరుదైన ఘనత సాధించిన కామిడి సతీష్‌రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ఆయన ఒక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. నిత్యం పది రకాల పత్రికలు చదువడం ఆయన అలవాటు. అయితే ప్రతి విషయాన్ని ఒక వ్యాసంగా మలిచి తన కలాన్ని ఎక్కుపెట్టి తనదైన శైలిలో రచన చేసేవారు. ఆయన రాసే ప్రతి వ్యాసంలో ఒక మంచి అర్థం...ఆలోచన చేసే విధంగా ఉంటుంది. సామాజిక అంశాలను సైతం మలిచి ఒక వ్యాసంగా మార్చేవారు. ఇప్పటి వరకు సుమారు మూడు వేల వ్యాసాలు రాసి చరిత్ర సృష్టించా రచయితగా రాణిస్తున్నారు. ఆయనే తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడ సతీష్‌రెడ్డి....జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామానికి చెందిన దివంగత మాజీ మండల విద్యాధికారి కామిడి మధుసూధన్‌రెడ్డి-సుగుణదేవి దంపతుల పెద్ద కుమారుడు కామిడి సతీష్‌రెడ్డి. ప్రస్తుతం ఆయన మహాముత్తారం మండలం ములుగుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్‌గా పని చేస్తున్నారు.

1993నుంచే పత్రికలకు లేఖలు...
రచయితగా రాణిస్తున్న కామిడి సతీష్ 1993నుంచే వివిధ పత్రికలకు లేఖలు రాసి గుర్తింపు పొందారు. ఆనాటి నుంచే పత్రికలు చదవే అలవాటు ఉన్న ఆయన అనేక సామాజిక వ్యాసాలు, పుస్తక సమీక్షలు, మరికొన్ని కవితలు రాశారు. ఆయన వ్యాసాల్లో ఆయా సామాజిక సమస్యలు, ఆధ్యాత్మిక వ్యాసాలు, సామాజిక మాధ్యమాలు, ఆహారపు అలవాట్లు, చదువు ప్రాముఖ్యత, ప్రముఖుల జయంతి, వర్ధంతి,ప్రతిజ్ఞ చేద్దాం, వివిధ ముఖ్య దినముల ప్రాముఖ్యత, పర్యాటక ప్రదేశాలు, రక్త, దానం,అవయవ దానం వ్యాసాలు అత్యంత ప్రజాదరణ పొందాయి.

**మూడు వేల వ్యాసాలు రాసి చరిత్ర...**

వివిధ అంశాలపై వ్యాసాలు రాసిన అతికొద్ది మంది రచయితలలో ఒకరిగా తెలంగాణకు చెందిన కామిడి సతీశ్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. తాజాగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన పట్టే దెవరికి వ్యాసం రాసి మూడు వేల వ్యాసాలు రాసిన వారి జాబితాలో చేరారు. రక్త దాతగా, అవయవ దాతగా, ప్రతీ సమకాలీన సమస్యల మీధ తన కలాన్నిఎక్కుపెడుతూ నిరంతరం వార్తల్లో నిలిచే వ్యక్తిగా సతీష్ పేరు తెచ్చుకున్నారు. అయితే ప్రముఖ వెబ్సైటులలో కూడా సతీష్ రెడ్డి వ్యాసాలు ప్రచురింపబడటం విశేషం. ఈ రోజు ప్రత్యేకత పేరుతో ప్రతి రోజు ఒక వ్యాసం రాయడం మరో విశేషమని చెప్పచ్చు.



# జమిలీకి జై...త్వరలో పార్లమెంట్‌కు బిల్లు

**బీజేపీ ఎజెండాలో ప్రధానమైన వన్ నేషన్ `వన్ ఎలక్షన్ కు సంబంధించి మరో ముందడుగు పడింది.**




వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యం లో 13,14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ విప్ జారీ చేశాయి. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ, దీనిపై ఏకాభిప్రాయం సాధిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్ల మెంటరీ కమిటీ (జేపీసి)కి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసన సభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , అన్ని భాగస్వామ్య పక్షాల కు అవకాశం కల్పించనున్నట్టు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరు లోనే పచ్చజెండా ఊపింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం, తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30 కి పైగా పార్టీలు సమర్థించగా, కాంగ్రెస్ సహా 15 పార్టీలు
వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని , ప్రజాస్వామ్య మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవరసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది.

# ఏపీ దశ దిశను మార్చేలా

# స్వర్ణాంధ్ర - 2047 విజన్

- తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే లక్ష్యం
- ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోన్న భారత్
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి:**అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రా న్ని పునర్ నిర్మిస్తూ.. విజన్ డాక్యుమెంట్ తీసుకు రావడం తమ అకుం ఠిత దీక్షకు నిదర్శనమని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మహాసం కల్పంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియ జేశారు. చారిత్రక సమావేశానికి హాజరైన అంద రికీ ధన్య వాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని అన్నారు. 2047లో మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిం దని చంద్రబాబు వివ రించారు. ఇందులో భాగంగా రాష్ట్రం కూడా ఒక స్పష్టమైన లక్ష్యంతో స్వర్ణాంధ్ర-2047ను విజన్ డాక్యుమెంట్ రూపొం దించు కుందని వ్యాఖ్యానించారు. 'పది సూత్రాల వృద్ధి సోపానాలతో విలువైన విజన్ సాక్షాత్కరించింది. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పా దన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాం ధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతి కత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది' అని చంద్రబాబు వివరించారు. 'నేను 1978 నుంచి అనేక ఎన్నికల్లో పోటీచేశాను. కానీ, 93 శాతం సక్సెస్ రేటు, 57 శాతం ఓటు బదిలీని 2024 ఎన్నికల్లో మాత్రమే చూశా. పవన్ కళ్యాణ్ వంటి మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషంగా ఉంది. పాలన చేప ట్టాక చూస్తుంటే మా ఊహల కన్న ఎక్కువ విధ్వంసం జరిగిం దని తెలిసింది. గాడితప్పిన పరిపా లనను చక్కదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం మూడువేల డాలర్ల కంటే తక్కువగా ఉంది. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'హైదరా బాద్‌లో హైటెక్‌సిటీ ప్రాంతానికి వెళ్లినప్పు డల్లా మేమందరం రాళ్లు మాత్రమే చూశాం. మీరు మాత్రం అందులో ఒక విజన్ చూశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అంటుంటార్న. ఆ రోజు అక్కడ ఒక సింగపూర్‌ను, దుబాయ్‌ను చూశా. న్యూయార్క్ వంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయకూడదనే ఆలోచన చేసి, ముందుకె ళ్లాను. ఆనాడు చేసిన విజన్, పునాది కారణంగా హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ తలసరి ఆదాయం సంపా దించే రాష్ట్రంగా తయారైందని చెప్పడానికి గర్వంగా ఉంది' అని చంద్ర బాబు చెప్పారు.'మన దగ్గర మెరికల్లాంటి యువత ఉన్నారు. తిరుగులేని మానవవనరులు, సహజ వనరులు, నదులు, సముద్రతీరం ఉన్నాయి. వీటన్నింటినీ సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదైనా సాధ్యమే. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనే లక్ష్యంతో పది సూత్రా లతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. సమాజమే దేవాలయం.. పేదలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్‌టీఆర్.. ఆ స్ఫూర్తితోనే నేడు జీరో పావర్టీ కోసం సంకల్పించాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

RELIANCE
Asset Reconstruction

**రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
**కార్పొరేట్ కార్యాలయం: 11వ అంతస్తు, నార్త్ సైడ్, ఆర్-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి: 400063.**
**సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)తో చదువబడు రూల్ 6(2) ను చూడుము)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)లోని నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/ కుదవ పెట్టబడిన చర/స్థిరాస్తులను, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకున్నారు.
రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ 29.03.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని అనుసరించి, మీ రుణ ఖాతాల యొక్క ఆర్థిక ఆస్తులు/అప్పులను దాని హక్కు, టైటిల్ మరియు వడ్డీతో పాటు రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC)కి అనుకూలముగా ఉండే సెక్యూరిటీలను కేటాయించింది. RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీ పేర్కొన్న అసైన్‌మెంట్ కారణంగా, మేము మీ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మారాము మరియు మొత్తం ఒప్పంద బకాయిలను తిరిగి పొందేందుకు చట్టబద్ధంగా అర్హత కలిగి ఉన్నాము.
కాబట్టి, రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీగా రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి రావల్సిన సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం + తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తనఖా పెట్టబడిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదిన **10.01.2025**న ఇ-వేలం ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయించబడుతుందని మీకు 15 రోజుల నోటీసును అందజేస్తున్నారు. రిజర్వ్ ధర మరియు బయానా క్రింది విధంగా ఉన్నాయి:

**తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ:**

| లాట్ నెం. | రుణగ్రహీత పేరు, ఆస్తి వివరాలు, డిమాండ్ నోటీస్ తేది మరియు స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|
| 1 | ప్రవీణ్ బొద్దు S/D/W/O బి.చంద్ర బోస్ నివాసం: 3-179, తోట బజార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపాన, ఆత్కూర్ గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522001 మరియు డివిజ హాలిడేస్, ఫ్లాట్ నెం. జీఎఫ్ 1/బి, సత్య అపార్ట్‌మెంట్, మొగల్‌రాజపురం విజయవాడ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 మరియు ఆర్ఎస్ నెం. 1/2 వద్ద, ప్లాట్ నెం.32, ఫ్లాట్ నెం. 1, చిట్టినేని రెసిడెన్సీ, రెండవ అంతస్తు, విద్యా నగర్, బుద్దవరం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ మరియు పద్మజ బొద్దు నివాసం: 3-179, తోట బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర, ఆత్కూర్ గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 మరియు మెడికల్ ఆఫీసర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పెద్దఅవుట్పల్లి గన్నవరం, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521241 మరియు ఆర్ఎస్ నెం. 1/2, ప్లాట్ నెం.32, ఫ్లాట్ నెం 1, చిట్టినేని రెసిడెన్సీ, రెండవ అంతస్తు, విద్యా నగర్, బుద్దవరం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ **ఆస్తి: ఐటం నం 1:** కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్దవరం గ్రామ పంచాయతీ ఏరియా, దవాజిగూడెం గ్రామం, బుద్దవరం శివారు, దవాజిగూడెం, ఆర్.ఎస్.నెం. 1/2 వద్ద ఉన్న గ్రూప్ హౌస్‌తో నిర్మించబడుతున్న 440 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణము గల ఉత్తరం వైపున 440 చ.గ.లలలో 220.0 చ.గ.ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: ప్లాట్ నెం: 32 మరియు దుగ్గిరాల రాజబాబు సైట్ 66-8 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్ 29-9 అడుగులు, పడమర: ఫ్లాట్ నెం: 31 బి మరియు బి. లింగేశ్వరరావు ఆస్తి 66-8 అడుగులు, ఉత్తరం: చలసాని శ్రీరామరావు మరియు ఇతరుల ఆస్తి 29-9 అడుగులు & **ఐటమ్ నెం.2:-** ఐటం నెం.2లో ఏర్పడిన 130.0 చ.అ.ల పార్కింగ్ ఏరియా + 100 చ.అ.ల కామన్ ఏరియా + 850.0 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.1లో అనిర్దేశిత ఉమ్మడి హక్కులతో 36.0 చ.గ.లు లేదా 30.09 చ.మీ.ల విస్తీర్ణము గల ఐటం నెం.1లో ఏర్పడిన చిట్టినేని రెసిడెన్సీ పేరుతో నిర్మించబడుతున్న గ్రూప్ హౌస్‌లోని 220.0 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణము. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: స్టెయిర్‌కేస్. డిమాండ్ నోటీసు: 17.02.2022 నాటికి రూ.29,43,283.51/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల ఎనభై మూడు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) + భవిష్య వడ్డీ & వ్యయాలు. **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ: 02.08.2024** | రూ. 25,39,350/- / రూ. 2,53,935/- |

**ఆస్తి తనిఖీ : 08.01.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు.**
**బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ : 09.01.2025న సాయంత్రం 5.00 గంటల వరకు**
**ఇ-వేలం తేదీ : 10.01.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల మధ్య ప్రతి 5 నిమిషాల పొడిగింపుతో**

అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించబడదు మరియు అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్‌గా RARC ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది. 2. ఇ-వేలం ప్లాట్ నెం 68 గుర్గావ్ హర్యానా పిన్ కోడ్ 122003 వద్ద మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. 3. ఈ-వేలంలో పాల్గొనే ముందు, కాగోరు బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడిని కలిగి ఉండాలి మరియు www.bankeauctions.com పోర్టల్‌లో వారి పేర్లను నమోదు చేసుకోవాలి మరియు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి వారి యూజర్ ఐడిని మరియు పాస్‌వర్డ్‌ను పొంది ఉండాలి. 4. కాగోరు బిడ్డర్లు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలము పై ఆన్‌లైన్ ట్రైనింగ్‌ను వినియోగించుకోవచ్చును. (సంప్రదింపు వ్యక్తి: ధరణి కృష్ణ మొబైల్ నెం. +91 9948182222, Delhi@c1india.com or Support@bankeauctions.com (హెల్ప్‌లైన్ నంబర్ 7291981124,25,26). 5. బయానాను కరెంట్ అకౌంట్ నం. 122505002146 బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. బ్రాంచ్: వీర దేశాయ్ బ్రాంచ్ ముంబై, 400058, లబ్ధిదారుని పేరు: RARC 080 (RHDFCL HL) Trust, IFSC Code: ICIC0001225 కు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా డిపాజిట్ చేయవలెను. బయానా నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబడవు. 6. రిజర్వ్ ధర మరియు/లేదా బయానా లేని బిడ్‌లు ఆమోదించబడవు. బిడ్డర్లు వారి తదుపరి బిడ్ మొత్తాన్ని లాట్ ప్రకారం రూ. 5000 గుణాంకాలలో మెరుగుపరుచుకోవచ్చును. 7. విజయవంతమైన బిడ్డరు ప్రకటించిన వెంటనే అమ్మకపు ధర (బయానాతో సహా) 15 రోజులలోపు బిడ్ మొత్తం/విక్రయ ధరలో 25%ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. విజయవంతమైన బిడ్డర్ యొక్క ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా బిడ్ మొత్తం/అమ్మకంపు ధరలోని మిగిలిన 75% ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. 8. పైన పేర్కొన్న విధంగా విక్రయ ధరను డిపాజిట్ చేయడంలో విజయవంతమైన బిడ్డర్ విఫలమైతే, బయానాతో సహా అన్ని డిపాజిట్లు జప్తు చేయబడతాయి. 9. ఏడు రోజులలోపు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియ ముగిసిన తర్వాత, విజయవంతం కాని బిడ్డర్ల బయానా మొత్తం వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 10. అధీకృత అధికారి ఇచ్చిన వివరాలు అతని జ్ఞానం, నమ్మకం మరియు రికార్డుల మేరకు పేర్కొనబడ్డాయి. అధీకృత అధికారి ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా విస్మరణ మొదలైన వాటికి బాధ్యత వహించరు. 11. ఎటువంటి కారణములు తెలుపకనే లేదా ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏదేని మార్పు లేదా అమ్మకమును నిలిపివేయుట/వాయిదావేయుట/రద్దు చేయుట/ లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించడానికి దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ ఉంటుంది. 12. బిడ్డర్లు ఆస్తి పై ఛార్జీలు/తాకట్టు రుణభారాలు/చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి వివేకవంతమైన విచారణలు చేయాలి మరియు వారి బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణము, నాణ్యత గురించి వారంతరట వారే తృప్తి చెందవలెను. ఆన్‌లైన్ బిడ్‌ను దాఖలు చేసిన తర్వాత ఆస్తి పై చార్జీలు, తాకట్టు రుణభారాలు మరియు ఏదైనా ఇతర విషయాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 13. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం, ఈ నోటీసు తేదీ నాటికి ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు గురించి దిగువ సంతకందారు వద్ద ఎటువంటి సమాచారం లేదు. 14. ఆస్తి యొక్క అమ్మకము పై స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ రుసుములతో సహా చట్టబద్ధం లేదా చట్టయేతర ఆస్తిపై ఏదైనా వైఫల్యాలు, బకాయిలు, పన్నులు, VAT, TDS, GST ఛార్జీలను కొనుగోలుదారు మాత్రమే భరించాలి. **ఏదైనా ఇతర సమాచారం కోసం, 18001039711/18602664111/18003099711పై సంప్రదించవచ్చు.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల నోటీసు**


రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఇ-వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడతారు, విఫలమైనచో పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి యొక్క ఈ-వేలం నిర్వహించబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/వ్యయాలతో రాబట్టుకోబడును. వేలం కొరకు నిర్ణయించిన తేదీలో వేలం అమ్మకంలో బిడ్ అందుకోని పక్షంలో, ఏదైనా కాగోరు కొనుగోలుదారుకు పైన నిర్ణయించిన రిజర్వ్ ధరపై లేదా అంతకంటే ఎక్కువ ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని విక్రయించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు స్వేచ్ఛ ఉంటుంది. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనత సమయంలో తయారు చేయబడిన పంచనామా/ఇన్వెంటరీ రిపోర్ట్ ప్రకారం తిరిగి స్వాధీనము చేసుకున్న ఆస్తిలో ఏదైనా వస్తువులు ఉన్నచో అన్ని గృహోపకరణాలను/వ్యక్తిగత వస్తువులను తీసివేయుట/తొలగించవల్సిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు కోరబడుతున్నారు. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులను బదిలీ చేయడంలో విఫలమైతే, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల బాధ్యతలు & నష్టపూచీ పై కంపెనీ వాటిని "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే దానిపై తీసివేయడానికి/బదిలీ చేయడానికి/ తొలగించడానికి ముందుకు సాగెదరు. ఇందుకు సంబంధించి ఏదేని పార్టీచే లేవనెత్తిన క్లెయిమ్‌కు కంపెనీ బాధ్యత వహించదు.

అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 14-12-2024 — రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

గమనిక: SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఏదైనా డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తం ఏదైనా ఉంటే విడిపించుకొను/సెటిల్‌మెంట్ సమయంలో చెల్లించాల్సిన బకాయిలను నిర్ధారించడం కొరకు లెక్కించబడును.

## 3 రోజుల్లో మరో 'అల్పపీడనం'

### ఏపీకి మరోసారి వర్ష సూచన..!



**అమరావతి:**గల్ఫ్ ఆఫ్ మన్నార్ దానికి అనుకుని ఉన్న కొమోరిన్ ప్రాంతంలో ఏర్ప డిన అల్పపీడనం... ప్రస్తుతం లక్షద్వీప్, మాల్దీవుల మీదుగా ఉందని ఐఎండీ తెలి పింది. సంబంధిత ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం.. సగటు సముద్ర మట్టా నికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఇది రాగల 24 గంట ల్లో పశ్చిమ దిశగా కదిలి బలహీనపడే అవకాశం ఉందని వివరించింది. డిసెం బర్ 14వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రంపై ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తదుపరి 48 గంటల్లో అది అల్పపీడనంగా మారుతుందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ - వాయువ్య దిశగా తమిళనాడు తీరాల వైపు కదులుతుందని తాజా బులెటిన్ లో పేర్కొంది. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో... ఏపీలోని ఉత్తర కోస్తాలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఉంటుందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక దక్షిణ కోస్తాలో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని తెలిపింది. సీమలో కూడా ఇవాళ, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వివరించింది. ఇక ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ప్రభావంతో. వాతావర ణంలో మరిన్ని మార్పులు అవకాశం ఉంటుంది. దీంతో ఏపీలో మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండనుంది.

## మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహణ

### ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు!



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బడుల్లో 2024 -25 విద్యా సంవత్సరానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ప్రారంభమై 31వ తేదీతో ముగియనున్నాయి. అయితే ఈ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసు కున్నట్లు తాజాగా విద్యాశాఖ వెల్లడించింది. మార్చి 31న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తొలుత ప్రకటించగా.. సరిగ్గా అదే రోజున రంజాన్ పండగ వచ్చింది. రంజాన్ సెలవు దినంగా ప్రభుత్వ కేలండర్ లోనూ ఉంది.నెలవంక మార్చి 31వ తేదీన కనిపిస్తే అదే రోజు రంజాన్ ఉంటుం ది. ఒకవేళ ఆ రోజున పండగ వస్తే ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహి స్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దీంతో నెల వంక ఎప్పుడు కనిపిస్తుందో దానిని బట్టి సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వ హించే అవకాశం ఉంది. కాగా మొత్తం 7 పేపర్లకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి ఒక పేపర్‌గా, జీవశాస్త్రం మరో పేపర్‌గా ఇవ్వను న్నారు. ఒక్కో పేపర్ 50 మార్కుల చొప్పున ఉంటాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను మంత్రి నారా లోకేశ్ డిసెంబరు 11న విడుదల చేశారు. ఇక విద్యా ర్థులపై ఒత్తిడి తగ్గించేందుకు రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఈ అదనపు సమయం సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. సైన్స్ పేపర్లకైతే ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

## చుక్కల్ని తాకిన టమాటా, మిర్చి ధరలు

### చెత్తలో పారబోస్తున్న రైతులు



అమరావతి: నిన్న మొన్నటి వరకు రూ.60-70 ఓ దశలో రూ.100 రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. ఏపీ తో పాటు తెలుగు రాష్ట్రాల మార్కెట్లకు కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున టమాటా విక్రయాలు జరుగుతుం టాయి. మూడు నెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ధరలు అమాంతం పెరిగాయి. కొత్త పంట చేతికి వచ్చే సరికి ధరలు పడిపోయాయి. దీంతో కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో గురువారం టమాటా రైతులు ఆందోళనకు దిగారు. పత్తి కొండ- గుత్తి రహదారిలో రైతుల ఆందోళనకు దిగారు. వ్యవసాయ మార్కెట్లలో టమాటా, మిర్చి ధరలు గురువారం ఒక్కసారిగా పడిపో యాయి. కిలో టమాటా రూపాయి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు హతాశులై మార్కెట్లలో పారబోశారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో ఈ ఘటన చోటు చేసు కుంది. దళారుల దోపిడీని నిరసిస్తూ పత్తికొండ- గుత్తి ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. నాణ్యత ఉన్న పంటకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహంతో రగిలిపో యారు. మార్కెట్లలో వ్యాపారులు కుమ్మక్కై తక్కు వకు ధరలకు వేలం పాడుతుండటంపై రైతులు రగిలిపోయారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో టమాటా పంట ఒక్కసారిగా రావడంతో ధరలు ఒక్కసారి పడిపోయినట్టు మార్కెట్ యార్డు కార్య దర్శి చెబుతున్నారు. వారం రోజులుగా టమాటా ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నా పూర్తిగా పడి పోలేదని నాణ్యతలేని పంటకు మాత్రమే వ్యాపారులు తక్కువ ధరకు అడిగారని తోటల్లో సాగు చేసిన టమాటా క్వింటాలు ధర రూ.1,800 వరకు పలికిందని మెట్ట భూముల్లో సాగు చేసిన పంట నాణ్యత దెబ్బ తినడంతో తక్కువ ధర పలుకుతోందని చెబుతు న్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతు బజార్లలో కిలో టమాటా ధర 25 గా ఉంది. కర్నూలు జిల్లా పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో మాత్రం గురు వారం కిలో ధర రుపాయి నుంచి 8 రూపాయల వరకు పలికింది. పత్తి కొండ వ్యవసాయ మార్కెట్‌లో నిత్యం 200 టన్నుల కొనుగోళ్లు జరుగుతాయి. పత్తికొండలో కొనుగోలు చేసిన వ్యాపారులు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో కూడా పంటలు అందుబాటులోకి రావ డంతో పత్తికొండ నుంచి ఎగుమతి అయ్యే టమా టాకు డిమాండ్ తగ్గింది. దీంతో వ్యాపారులు ధర తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. గురువారం మార్కెట్లో కనీస ధరలు కూడా లేకుండా కొనడంపై రైతులు ఆగ్రహంతో టమాటాలను మార్కెట్లోనే పారబోసి వెళ్లిపోయారు. కొందరు పత్తికొండ రహ దారిపై ఆందోళనకు దిగారు. బాపట్ల జిల్లా సంతమాగులూరులో మిర్చి ధరను తగ్గించడంతో రైతులు రోడ్డుపై పారబోశారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలు ధర రూ.3వేలు ఉంటే వ్యవసాయ మార్కెట్లో రూ.1200మాత్రమే చెల్లిస్తుండటంతో రైతులు పంటను చెత్తలో పారబోశారు. సంతమా గలూరు మండలం కొమ్మాలపాడులో చేలలో కోసిన పంటను చెత్త కుప్పలో పారబోశారు.

## వాహనాలపై భారీగా రాయితీలు

- పరిశ్రమలకు ప్రోత్సహకాలు - ఏపీలో కొత్త ఈవీ పాలసీ విడుదల
- ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 రూపకల్పన



**అమరావతి:**ఏపీలో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాల సీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంత కాలంగా ఈవీలకు పన్ను ప్రోత్సహకాల విష యంలో ప్రతిష్టంభన నెలకొనడంతో వాహనాల కొనుగోళ్లు తగ్గిపోయాయి. పొరుగు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నా ఏపీలో కొంత జాప్యం జరిగింది. ఎట్టకేలకు ఏపీలో విద్యుత్ వాహనాల వినియో గాన్ని పెంచేలా ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0ను రాష్ట్ర ప్రభుత్వం రూపొం దించింది. 2024-29 మధ్య పాలసీ నిబంధనలు అమలులో ఉంటాయని పేర్కొంది. విద్యుత్తు వాహనాల తయారీదారులతోపాటు కొనుగోలుదా రులకూ రాయితీలు ప్రకటించింది. ఎలక్ట్రిక్ బ్యాటరీల సాయంతో నడిచే ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్లకు ఇకపై ఏపీలో విక్రయ ధరలో 5 శాతం రాయితీ కల్పిస్తారు.ఆర్వీఎస్ఎస్ ఆపరేటర్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ తీసుకుంటే వాహనం ధరలో 10 శాతం రాయితీ లభిస్తుంది. 2027 మార్చి వరకు జరిగే విక్రయాలపై మాత్రమే ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు ఇస్తారు. అయితే హైబ్రిడ్ వాహనా లకు ఈ మినహాయింపు వర్తించదు' అని పాలసీలో పేర్కొన్నారు. ఎక్స్ షోరూమ్ ధరకు కూడా పరి మితి విధించింది. ద్విచక్రవాహనానికి గరిష్ఠంగా రూ. లక్ష, త్రి చక్ర వాహనానికి రూ.2 లక్షలు, సరకు రవాణా వాహనానికి రూ.5 లక్షలు, ట్రాక్టర్కు రూ.6 లక్షలు, విద్యుత్ బస్సుకు రూ.2 కోట్ల వరకు పరిమితిగా తీసుకుని ప్రభుత్వ రాయితీ వర్తింపజేస్తారు. మొదటి 5 వేల ఛార్జింగ్ కేంద్రా లను ఏర్పాటు చేసే వారికి ఖర్చులో 25% (గరిష్ఠంగా రూ. 3లక్షల) వరకు రాయితీ ఇస్తారు. 2029 నాటికి 2 లక్షల విద్యుత్ ద్విచక్రవాహనాలు రిజిస్టర్ చేయడం, 2029 నాటికి కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 20 వేల కొత్త కార్లను తీసుకురావడంతో పాటు ఆర్టీసీలో నూరు శాతం విద్యుత్ బస్సుల వినియోగం లక్ష్యంగా పెట్టుకు న్నారు.30 కి.మీ.లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులో తీసుకువస్తారు. ఈ-మొబిలిటీ నగరాల నిర్మాణానికి రూ.500 కోట్లతో కార్పస్ నిధి ఏర్పాటు చేస్తారు. ఈ-మొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 100 ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు. ఈవీ రంగంతో అనుసంధా నమైన భాగస్వామ్య పక్షాల నుంచి తీసుకున్న అభిప్రాయాలకు అనుగుణంగా పాలసీ విధానాలను ప్రభుత్వం రూపొందించినట్టు పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, విడిభాగాల తయారీ యూనిట్లు, పబ్లిక్, ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా చార్జింగ్/ స్వాపిం గ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో కొనుగోలు చేసిన విద్యుత్ వాహనాలు, రిజిస్ట్రేషన్ చేయడం, రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీస్ (ఆర్వీఎస్ఎఫ్) ఆపరేటర్లు, ఈ- వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్లు, ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్లు (ఏటీఎస్) ఏర్పాటు చేయడం చేస్తారు.

# అనంతపురం జిల్లాలో విషాదం

### భర్త వేధింపులకు భార్య, కుమారుడు మృతి

**అమరావతి:** అనంతపురం జిల్లా గార్లదిన్నెలో గురువారం తీవ్ర విషాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గార్లదిన్నె మండ లంలోని యర్రగుంట్లకు చెందిన సురేష్‌కు.. శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం నల్లచెరువు గ్రామానికి చెందిన సుజాత (35)కు దాదాపు 20 ఏళ్ల కిందట వివాహం అయింది. సురేష్, సుజాత దంపతులకు కుమార్తె సాహిత్య, కుమారుడు నాగ చైతన్య (9) ఉన్నారు. కుమార్తె సాహిత్య ప్రస్తు తం చెన్నై ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. నాగ చైతన్య గార్లదిన్నెలోనే ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్నాడు. సురేష్, సుజాత కుటుంబం మూడేళ్ల కిందట యర్రగుంట్ల నుంచి గార్లదిన్నె వచ్చారు. అక్కడే అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. సుజాత కిరాణా షాపు, చీరల వ్యాపారం నిర్వహిస్తోంది. అయితే ఇటీవల భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. సుజాతను భర్త సురేష్ సూటిపోటి మాటలతో వేధించేవాడు. దీంతో జీవితంపై సుజా త విరక్తి చెందింది. బంధువుల వివాహం కోసం సాహిత్య చెన్నై నుంచి నాలుగు రోజుల కిందటే యర్రగుంట్ల గ్రామానికి వచ్చింది. బుధవారం కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పెళ్లిని చూసుకోని, అదే రోజు రాత్రి తల్లిదండ్రులతో పాటు సాహిత్య కూడా గార్లదిన్నెకు వచ్చింది. గురువారం కుటుంబంతో ఉండి శుక్రవారం సాహిత్య కాలేజీ (చెన్నై)కి వెళ్లాల్సి ఉంది. అయితే పెళ్లిలో సుజాతను భర్త సురేష్ సూటిపోటి మాటలతో వేధించాడు. దీంతో గురువారం ఉదయం ఇంట్లో గొడవ జరిగింది. ఈ క్రమంలో సుజాత తీవ్ర మనస్థాపనకు గురై విషపగుళికలు కలిపిన నీళ్లను ఇద్దరు పిల్లలకు తాగించి, తాను కూడా తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఆ సమయంలో సాహిత్య, నాగచైతన్యకు అనుమానం వచ్చింది. దీంతో తల్లి సుజాతను ఏంటమ్మా ఇది అని అడిగారు. నూలిపురుగుల నివారణ మందు అని చెప్పి పిల్లలకు తాగిం చింది. తొలిత అమ్మ అపస్మారక స్థితిలో పడిపోయింది. దీంతో కుమార్తె సాహిత్య బయటకు వెళ్లి కేకలు వేసింది. దీంతో వెంటనే స్థానికులు అక్కడికి చేరుకున్నారు. ముగ్గురిని అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ తల్లి సుజాత మృతి చెందింది. ఈ విషయం తెలియని కుమారుడు నాగ చైతన్య ఐసీయూలో చికిత్స పొందు తుండగానే తల్లిని తలుచుకున్నాడు. అమ్మ ఎక్కడుంది. అమ్మ దగ్గరకు తీసుకోపోవాలని చేసిన అభ్యర్థన అందరిని కలచివేసింది. మెరుగైన వైద్యం కోసం సాహిత్య, నాగ చైతన్యలను బెంగళూరు తరలించారు. మార్గ మధ్యంలోనే నాగ చైతన్య మృతి చెందాడు. కుమార్తె సాహిత్య బెంగ ళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సుజాత, నాగ చైతన్య మృతదేహాలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేశారు. సమాచారం అందుకున్న సుజాత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో అనం తపురం ఆసుపత్రికి చేరుకున్నారు. విగతజీవులుగా ఉన్న సుజాత, చైతన్యలను చూసి బోరున విలపించారు. కుటుంబ సభ్యుల రోదనల తీరు చూసి అక్కడున్న వారంతా కన్నీరు పెట్టుకున్నారు. పెళ్లిలో జరిగిన



ఘటనతో జీవితంపై విరక్తి చెంది ఈ చర్యకు ఒడిగట్టిందని సుజాత సోదరుడు రామయ్య తెలిపారు. అయితే భర్త సురేష్ తరచూ సుజాతను సూటిపోటి మాటలతో వేధిస్తుండేవాడని, పిల్లల కోసమే భరిస్తూ వచ్చిందని బంధువులు తెలిపారు. చిన్న, చిన్న విషయాలకే ఘర్షణ పడి నెల రోజులైనా భార్యతో మాట్లాడేవాడు కాదని అన్నారు. సురేష్ పెట్టిన మానసిక వేధింపులతోనే సుజాత పిల్లలతో కలిసి చనిపోవాలనుకుందని పోలీసులకు సుజాత సోదరుడు రామయ్య ఫిర్యాదు చేశారు. సుజాత, నాగ చైతన్య మృతికి సురేష్ కారణమని పేర్కొన్నారు. దీంతో సురేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గౌస్ మహ్మద్ బాషా తెలిపారు.

# పెద్దపులి వచ్చేస్తుంది జాగ్రత్త

- పాద ముద్రలను గుర్తించిన అటవీ శాఖ అధికారులు
- సరిహద్దు జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లో హెచ్చరికలు జారీ



**మణుగూరు, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధ్రువీకరించారు. చత్తీస్గడ్ రాష్ట్రం దండకారణ్యం నుంచి పెద్దపులి గోదావరి నదిని దాటి మంగపేట ఎటునాగారం మల్లూరు నరసింహస్వామి కాటా పూర్ బీరెల్లి రంగాపురం గుండాల కరకగూడెం పినపాక పద్మాపురం అడవుల్లోకి ప్రవేశించినట్లు ఫారెస్ట్ ఉన్నతాధికారులు హెచ్చరించారు. పులి సంచరించిన ప్రాంతాల్లో పాదముద్రలను కూడా గుర్తించి ఎటువైపు వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సరిహద్దు ప్రాంత ఏజెన్సీ గ్రామాల్లో ఇప్పటికే అటవీశాఖ అధికారులు డప్పు సాటింపులు వేసి హెచ్చరికలు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం ములుగు సరిహద్దు ప్రాంతాల్లో పులులు సంచరించిన ఆనవాళ్లు ఇప్పటివరకు లేకపోవడంతో, అటవీశాఖ అధికారులు పులి రాకతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎన్నడు లేని విధంగా చతిస్గడ్ రాష్ట్రం నుంచి గోదావరి నది మీదుగా రావడం పులి ఆనువాలను కనుగొనడం ఇదే మొదటి సారి అని అటవీ శాఖ పేర్కొంది. దట్టమైన దండకారణ్యంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గోదావరి దాటి తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించినట్టు అడవి శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా పులులు దట్టమైన అటవీ ప్రాంతంలోనే చంచరిస్తూ ఉంటాయని కాలమాన పరిస్థితులు ప్రకారం వాతావరణాన్ని బట్టి మైదాన ప్రాంతాలకు వెళ్లి శ్వే ద తీర్చుకుంటాయని అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవికాలంలో దట్టమైన అడవి ప్రాంతంలో నీళ్లు ప్రవహించే ప్రాంతాల్లో సంచరిస్తూ ఉంటాయని, అలాగే చలికాలంలో వేడి ప్రాంతాలను వెతుక్కుంటూ వస్తూ ఉండటం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. దీనిలో భాగంగానే చత్తీస్గఢ్ దండకారణ్యంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రూర మృగాలు మైదాన ప్రాంతంలో సంచరించే అవకాశం ఉన్నట్లు అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో నివసించే రైతులు ప్రజలు ఒంటరిగా అడివి ప్రాంతంలోకి వెళ్ళవద్దని మేకలు గొర్రెలు తోలుకొని అడవిలోకి వెళ్లడం శ్రేయస్కరం కాదని వారు హెచ్చరికలు జారీ చేశారు. అడవి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే గుంపులు గుంపులుగా వెళ్లాలని లేదంటే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. పులి ఆకలితో ఉన్నప్పుడు మైదాన ప్రాంతాల్లో సంచరించే అవకాశం ఉందని ఏజెన్సీ ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి సంచారంతో సరిహద్దు ప్రాంతం ఏజెన్సీ గ్రామాల్లో భయానికి వాతావరణం నెలకొంది. అటవీ ఉత్పత్తులపై జీవనం కొనసాగించే గిరిజనులు రైతులు గుత్తేకోయ గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, డిసెంబర్13 (నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా 20ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని మాట్లాడుతూ.. శ్రమ దోపిడికి గురి అవుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే వారి సమస్యలు పరిష్కారం చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య, కొమరం లాలయ్య, లక్ష్మి నారాయణ, రామకృష్ణ, బిక్షమయ్య, కుమార్ రాజా, భద్రు, సంపత్, కె రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా 108 ప్రారంభం



**కారేపల్లి, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** కారేపల్లి పీహెచ్‌సీకి ఎట్టకేలకు 108 వాహనం మంజూరైంది. సీపీఐ(ఎం) ప్రజాసంఘాల పోరాటాలు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో కారేపల్లికి అధికారులు 108 మంజూరు చేశారు. దీనిని శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కారేపల్లి పీహెచ్‌సీలో ప్రారంభించనున్నారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో జరుగు కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి చెక్‌లను లబ్ధిదారు లకు వైరా ఎమ్మెల్యే పంపిణి చేయనున్నారు.

## జీవాలకు వాక్సిన్ పంపిణీ



**కారేపల్లి, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** పశువైద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో గొర్రెలు, మేకలకు చీడపారుడు టీకాలను వేశారు. జీవాలకుసీజనల్ వ్యాధులు రాకుండా నివారించటానికి పశువైద్యశాఖ ఉచితంగా పంపిణి చేస్తుంది. కారేపల్లిలో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కే.శ్యామల మాట్లాడుతూ చీడపారుడుతో జీవాలు కుశించి పోతాయన్నారు. వ్యాదులు రాకుండా ముందస్తుగా గొర్రెలు, మేకలకు టీకాలు వేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాల మిత్ర రేగళ్ల మంగయ్య, ఓఎస్‌కే.రవి తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలపై కక్ష తగదు

- టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం న్యూస్):** వలస ఆదివాసీలపై అధికారులు కక్షపూరితంగా వ్యవహరించడం తగదని ఈ విషయంలో ప్రభుత్వం ఆదివాసీల పట్ల సానుకూలంగా స్పందించాలని టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు విజ్ఞప్తి చేశారు శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పర్యటనలో భాగంగా చర్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వలస ఆదివాసీలకు స్థానిక అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు, వారి పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కులం సర్టిఫికెట్లు లేని కారణంగా వారి పిల్లలకు పాఠశాలల్లో అడ్మిషన్లు ఇవ్వడం లేదని అన్నారు. ఆదివాసీలను చదువులకు దూరం చేయడం ఎంత మాత్రం తగదన్నారు. 2021 వరకు కులం సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులు ఆ తర్వాత ఆపివేయడంతో అవస్థలు పడుతున్నారని ఆరోపించారు ఆదివాసీల తీవ్రమైన ఈ సమస్యను ఎమ్మెల్సీ టీజేఎస్ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల విద్యార్థులకు అందుబాటుగా చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఇప్పటికే కోదండరాం ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సర్వే కి ఆదేశించారని గోపగాని తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని కోరారు. విలేకరుల సమావేశంలో టీజేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పరగడ దేవదానం, జిల్లా నాయకులు ఎస్ఏ రవూఫ్, ఉన్నం సతీష్ కుమార్, డివిజన్ నాయకులు రేపాక రామారావు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడుతాం

- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం




**వైరా, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు, ఏన్కూర్ గిరిజన మండలాల రైతులు ఇచ్చిన 136 ఎకరాల భూములకు ఎకరానికి 40 లక్షల చొప్పున నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటి కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బోడేపూడి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డివిజన్ వ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రస్తావించారు. వాటితో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక గిరిజన తండాలు, గ్రామాలు కలిగిన పెద్ద మండలం కారేపల్లిలో వైద్య సదుపాయం నామ మాత్రమేనని, కనీసం అత్యవసర సేవలకు 108 వాహనం కూడా లేని మండలంగా ఉందని భూక్యా వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు. వైరా, కొణిజర్ల మండలాల్లో కాందిశీకుల భూములు, సింగరాయపాలెంలో జాగిర్ధర్ భూములు ఉన్నాయని, వాటిని స్థానిక రైతులు సేద్యం చేసుకుంటున్నారు. కాని వారికి భూములపై హక్కులు కల్పించపోవడంతో వారికి ప్రభుత్వం నుండి వచ్చే రైతు భరోసా, బ్యాంకు రుణాలు వర్తించటం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా ఆ భూములపై రైతులకు ప్రభుత్వాలు హక్కులు కల్పించక పోవటం దారుణమన్నారు.వైరా నియోజకవర్గంలో కారేపల్లి, ఏన్కూర్, కామేపల్లి, కొణిజర్ల, జూలూరుపాడు మండలాల్లో పోడు భూములకు పట్టాలివ్వాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. పోడు భూములకోసం సిపిఎంతో కలిసి ఉద్యమం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు రైతుల గోడు పట్టించుకోక పోవడం శోచనీయం అన్నారు. పల్లిపాడు నుండి ఏన్కూరు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డుపై, వైరా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చే పగిడేరు వాగుపై తీగలబంజర, అంజానపరం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెబుతున్నదని, జిల్లాలో ఎస్.టీ నియోజక వర్గంగా ఉన్న వైరాకు అవి ఏమాత్రం చాలవని, గిరిజన మండలాలకు మరో వెయ్యి ఇళ్లు అదనంగా మంజూరు చేయాలని, అందుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వ కాలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు అయినా అవి పూర్తి కాలేదని, ఆ గ్రామాలకు అప్పటి మంజూరు అయిన ఇళ్ళతో పాటు మరికొన్ని ఇళ్లు మెంజూరు చేయాలని తెలిపారు. ఆప్రభుత్వం అందరికీ రుణ మాఫీ చేసినట్లు చెప్పటం సరికాదని జిల్లాలో లక్ష మందికి పైగా రుణమాఫీ కాని రైతులు ఉన్నారని అన్నారు. అందువలన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసి మాట నిలుపుకోవాలని హితవు పలికారు. పత్తి పంటకు పుట్టినిల్లుగా ఉన్న జూలూరుపాడు. ఏన్కూర్ మండలాలకు సంబంధించి ఏన్కూర్ లో సీసీఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గంలో 8 ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాల/కళాశాలలు ఉన్నాయని, వాటిలో ఫ్యాకల్టీ, మెనూ, డార్మెటరీలు అధ్వాన్నంగా ఉన్నాయని, 600 మంది విద్యార్థులు ఉన్న చోట 10,15 మరుగుదొడ్లు స్నానపు గదులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు పేదలందరికీ అందే విధంగా గ్రామ సభలు ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, లగచర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధంగా రైతులకు బేడీలు వేసిందని, ఇది ప్రజా పరిపాల ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. వెంటనే లగచర్ల గిరిజన రైతులను జైల్లో నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తమ ప్రభుత్వం వచ్చిన నెలలో ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని విజయోత్సవాలు జరుపుకుంటుందని, కానీ జర్నలిస్టులకు గజం స్థలం ఎక్కడా ఇవ్వలేదని విమర్శించారు. జర్నలిస్టులు వారి డిమాండ్ల సాధనకు చేసే ప్రతి పోరాటానికి సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతునిస్తుందని భూక్యా వీరభద్రం స్పష్టం చేస్తూ ఈ సమస్యలన్నింటిపై సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో విస్తృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని కొణిజర్ల మండలం సింగరాయపాలెంలో జరిగిన సిపిఎం వైరా డివిజన్ మూడో మహాసభలో ఆమోదించిన పలు సమస్యలపై ప్రవేశపెట్టిన తీర్మానాలు వెల్లడించారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు పరిచే దిశలో ఆలోచించాలని, కాలయాపనకు ప్రయత్నాలు చేయటాన్ని ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. డివిజన్ కమిటి సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీతా రామ ప్రాజెక్టు కోసం సేకరించిన 560 ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో నూతన డివిజన్ కమిటీకి ఎన్నికైన సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ సుంకర సుధాకర్ కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడారు. ఈసమావేశంలో కె.నరేంద్ర చేరుకుమల్లి కుటుంబరావు బాణాల శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు దొడ్డాపనేని కృష్ణార్జున రావు బోయినపల్లి శ్రీనివాసరావు బానోత్ బన్సీలాల్ తూము సుధాకర్ వజ్జా రామారావు బాదావత్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతులపై నిర్బంధాలు సిగ్గుచేటు

- పాలకులు మారిన పద్ధతి మార్చుకోని అధికారులు - అఖిల పక్షం



**కారేపల్లి, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ తన హాయాంలో సైతం రైతులు నిర్బంధాలు ఎదుర్కొటం సిగ్గుచేటని అఖిల పక్షనాయకులు విమర్శించారు. శుక్రవారం రైతు సమస్యలపై కారేపల్లి సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈసమావేశంలో సీపీఐ(ఎం)కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాష్, ప్రజాపంథ నాయకులు గుగులోత్ తేజానాయక్ లు మాట్లాడుతూ పాలకులు మారిన అధికారుల తీరులో మార్పులేదని ఇంకా నిరంకుశ ధ్రోరణిని అవలంభిస్తున్నారవి విమర్శించారు. రైతులకు బేడీలు వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం మార్కెట్‌లో మద్దతు ధర అడిగినందుకు రైతుకు బేడీలు వేసిందన్నారు. అదే రీతిలో ఫార్మసిటీతో మా బ్రతుకు ఆగం చేయవద్దని లగచర్లలో రైతులు నిరసన తెల్పితే వారిని అడ్డగోలుగా అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. గుండెనొప్పి ఇబ్బంది పడుతున్న రైతును పెద్ద క్రిమినల్ మాదిరిగా బేడీలు అసుపత్రికి తీసుకరావటం క్షమించరానిదన్నారు. పార్మసిటీని రద్దు చేసి రైతుల భూములు తీసుకోబోమని స్పష్టం చేసిన ప్రభుత్వం అరెస్టు చేసిన రైతులను విడుదల చేయటం లేదన్నారు. అరెస్టు అయిన రైతులను వెంటనే విడుదల చేయాలని, నిర్బంధాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, ఎన్డీ నాయకులు వై.జానకి, కంచర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు గుట్కా అమ్మకాలు

- యజమానులకు కేసు నమోదు
- తహసీల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు



**చేవెళ్ల, డిసెంబర్ 13(నినాదం న్యూస్):** చేవెళ్ల పట్టణంలో పాన్ షాప్‌లపై పోలీసులు పలు దుకాణాల్లో గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్న నిషేధిత పొగాకు గుట్కాలను అమ్ముతున్న దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా 11 దుకాణాలు పాన్ షాప్ లలో అక్రమంగా అమ్ముతున్న నిషేధిత పొగాకు గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. షాప్ యజమానులపై కేసులు నమోదు చేసి చేవెళ్ల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహసిల్దార్ ముందు హాజరు పరిచి సమాజ ప్రయోజన దృశ్య మంచి ప్రవర్తన కలిగిన వ్యక్తులుగా ఉండాలని వారిని బైండోవర్ చేశారు.ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఖైనీ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ భూపాల్ శ్రీధర్ హెచ్చరించారు. చుట్టూ ప్రక్కల ఎక్కడైనా గుట్కా, గంజాయి వంటి మాదక ద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలకు సూచించారు.

## ఆశావర్కర్ల యూనియన్ కమిటీ ఎన్నిక



**చేవెళ్ల, డిసెంబర్ 13( నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ఆశ వర్కర్ల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా 18 వేల ఫిక్స్ నిర్ణయించాలని అన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల సమ్మెను పట్టించుకోని కేటీఆర్ ఆశా వర్కర్లపై సవతి తల్లి ప్రేమ మానుకోవాలని అన్నారు. అనంతరం శంకర్పల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు శంకర్పల్లి మండల అధ్యక్షురాలుగా నాగమణి ప్రధాన కార్యదర్శిగా భవాని కోశాధికారిగా స్వప్న ఉపాధ్యక్షురాలుగా అనిలా, సౌమ్య సహాయ కార్యదర్శులుగా రేణుక సలహాదారురాలుగా యాదమ్మ 23 మంది ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం ఆశ కార్యకర్త సమస్యలపై అనేక పోరాటలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## చదువుతో పాటు క్రీడలు రాణించాలి



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం న్యూస్)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన సీఎం కప్ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... యువత చదువుతోపాటు క్రీడలో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను తయారు చేసే దిశగా ఈ యొక్క కార్యక్రమాన్ని సీఎం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో మనకు గుర్తింపు లభించేందుకు క్రీడలు సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఎంఈవో కృష్ణయ్య, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, కందాడి శ్రీరామ్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రవికాంత్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, కుమార్, వెంకటేష్, నర్సింగ్, శ్రీశైలం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి



**దోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 13(నినాదం న్యూస్):** కురవి వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ గా రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని వీరభద్ర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది.. ఆలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

## మా పాలసీ... ప్రజాస్వామ్యం

### -ఎమ్మెల్యే మందుల సామేల్



**నూతనకల్ డిసెంబర్ 13 నినాదం న్యూస్:** అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలోని రామలింగపురం రోడ్డులో స్థలదాత భీమిరెడ్డి మాధవరెడ్డి వాళ్ళ తాత జ్ఞాపకార్థం ఇచ్చిన ఏడు గంటల స్థలంలో 80 లక్షల రూపాయలతో ప్రాథమిక సహకార బ్యాంకు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. సహకార బ్యాంకు రైతులందరికీ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలో జూనియర్ కాలేజీ నెలకొల్పడానికి కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని, మా ప్రజా ప్రభుత్వం మండలంలోని 32 కోట్లతో గ్రామ అభివృద్ధి కోసం గ్రామీణ రోడ్లను వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరమే అయిందని, ఇంకా నాలుగు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, నియోజకవర్గ సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి. పన్నాల రమ మల్లారెడ్డి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి దాతల ఆర్థిక సాయం



**నూతనకల్ డిసెంబర్ 13(నినాదం న్యూస్):** నిరుపేద మృతురాలి కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. బిడ్డలకు తల్లిదండ్రులు రెండు కళ్ళతో సమానం ఏ ఒక్కరు దూరమైనా తట్టుకోలేరు అలాంటిది కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంగా తల్లి పద్మ చనిపోవడంతో ఇద్దరు ఆడపిల్లలు నిఖిత,రక్షిత దుఃఖ సాగరంలో మిగిలిపోయారు. వివరాలకు వెళ్తే మండల పరిధిలోని బక్కాహేమ్ల తండా గ్రామం ఈ ఆడపిల్లల తల్లి లేకుండా పోవడంతో విషయాన్ని గమనించిన బిఆర్ఎస్ యువజన నాయకుడు నాగు నాయక్, నాగరాజు బాధిత కుటుంబానికి వెన్నంటూ ఉండి వారి సహచరుల దగ్గర 1,29,000 వేల నగదును శుక్రవారం బాధిత కుటుంబానికి అందించి అండగా నిలిచారు. ఈనాటి కార్యక్రమంలో చాంప్ల, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసి క్షమాపణ చెబితే సరిపోతుందా..!

- జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి
- తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలంటూ డిమాండ్
- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు



**కోదాడ,డిసెంబర్ 13(నినాదం న్యూస్):** మీడియా స్వేచ్ఛను హరించేలా కొందరు ప్రముఖులు ప్రవర్తిస్తున్నారని, దాడి చేసి సారీ చెబితే సరిపోతుందా అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.... సినీ ప్రముఖుల వారి కుటుంబ విషయాలను బయట పడేలా... పోలీస్ స్టేషనులకు ఫిర్యాదులు చేసుకున్నప్పుడు, ప్రజలలో పాపులారిటీ ఉన్న వారిపై, తప్పనిసరిగా మీడియా ప్రతినిధులు ఫోకస్ చేస్తారని, ఆ క్రమంలోనే మోహన్ బాబు ఇంట్లో జరిగినటువంటి గొడవలకు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న క్రమంలో టీవీ9 జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబ, ఆయన వ్యక్తిగత సిబ్బంది గాయపరచడ్డంరహితంగా దాడి చేసి గాయపరచడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసి సారీ చెప్పి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన మండిపడ్డారు. కనీసం ఆసుపత్రికి వెళ్లి జర్నలిస్టులు పరామర్శించలేదని, జర్నలిస్ట్ అంటే మరి అంత చిన్న చూపు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామీణ బ్యాంకు వినియోగదారులు సహకరించాలి

### -మేనేజర్, కె హెచ్.నాయక్




**చింతపల్లి, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండకపోవడంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాతాదారులు బ్యాంకు ఉద్యోగులకు సహకరించాలని బ్యాంకు మేనేజర్ కే.హెచ్.నాయక్ కోరారు. మండల కేంద్రంలోని బ్యాంకులో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డి ఎఫ్ ఎస్) ఆదేశాను సారం ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు తెలంగాణ గ్రామీణ విలీనం చేయబడి తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయని ఆయన చెప్పారు. ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28 నుంచి 31 వరకు చింతపల్లి శాఖ లో బ్యాంక్ సేవలతో పాటు అన్ని ఆన్లైన్ లావాదేవీలు (మొబైల్ బ్యాంకింగ్ , యు పి ఎల్, ఏ టి ఎం. ఖాతాదారుల సేవ కేంద్రాలు (సి ఎస్ పి) అందుబాటులో ఉండకపోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు ముందస్తుగా కాని, లేదా జనవరి ఒకటినుంచి గాని బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అత్యవసర లావాదేవిలను ఈ నెల 27 లోగా పూర్తి పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## భానుపురి ప్రీమియర్ లీగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13( నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఎస్వి డిగ్రీ కళాశాలలో ఈనెల 22 నుండి ప్రారంభమయ్యే భానుపురి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజర్లు గుండెపురి సతీష్, గాదే శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... జిల్లాలో మొదటిసారిగా లక్ష రూపాయల ప్రైజ్ మనీతో మెగా టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రీమియర్ లీగ్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల కొరకు 9885 626393,7095 71 7734 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు
- హామీలకు కట్టుబడి ఉన్నాం
- రాష్ట్రాన్ని అప్పుల ఊపిలోకి నెట్టిన కేసీఆర్
- సుల్తానాబాద్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ



**సుల్తానాబాద్, డిసెంబర్ 13(నినాదం న్యూస్):** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదనిపెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కా ర్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి కల్యాణ లక్ష్మి,షాది ముబా రక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గత కెసిఆర్ ప్ర భుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని అన్నా రు. ఒకవైపు వారు చేసిన అప్పులకు వడ్డీలు చె ల్లిస్తూనే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దూసుకు వెళ్తోందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా సుల్తానాబాద్ పట్టణ అభి వృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. రానున్న రెండు సంవత్సరాల్లో బైపాస్ రోడ్డు నిర్మాణం చే పడతామని తెలిపారు. ఊర చెరువును మిని ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ.12.5 0 కోట్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకుఅప్ గ్రేడ్ చేస్తామ ని చెప్పారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యా లయాన్ని నెలకొల్పనున్నట్టు తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున అక్కడ 25 ఎకరాల్లో రూ. 130 కోట్లతో ఇట్టి విద్యాలయం ను నిర్మించ నున్నట్టు చెప్పారు. జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యద ర్శనరావు, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ తోపాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో విద్యాదానం గొప్పది

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భీమిడి ప్రదీప్ జీ



**చౌటుప్పల్, డిసెంబరు 13 (నినాదం న్యూస్):** అన్నిదానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యను ప్రతి ఒక్కరికి పంచుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ అన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో శుక్రవారం వాలంటరీ ఉపాధ్యాయునిలకు ప్రదీప్‌జీ వేతనాన్ని అందజేశారు. అనంతరం ప్రదీప్‌జీ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి తనవంతుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు బాగు పడుతుందని , అలాంటి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతనందించాలని అన్నారు. గ్రామంలోని యువత తమ జన్మదిన వేడుకల సందర్భంగా సామాజిక సేవలు కార్యక్రమాలు చేపడితే బాగుటుందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రదీప్‌జీని పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , సింగిల్ విండో వైస్ చెర్మన్ చెన్నగోని అంజయ్య ,దేవాలయ కమిటీ చెర్మన్ కుర్నాల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి కృష్ణ , మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, రాచకొండ నర్సింహా, బోడిగె ఆనంద్, గంగాపురం నరహరి, ధర్నె ఉపేందర్, బాతరాజు రాజీవ్, పులిగిల్ల ఇస్తారి, తూర్పింటి ఎల్లయ్య, పులిగిల్ల బిక్షమయ్య, చొప్పరి సాయి కుమార్, చేగురి దేవేందర్, మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ పి రాంబాబు
- చీఫ్ సూపర్ ఇంటెండెంట్ పాత్ర కీలకం
- అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- ఎస్వి డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లకు శిక్షణ కార్యక్రమం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 ( నినాదం న్యూస్):** గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గ్రూప్ 2 రీజినల్ కోఆర్డినేటర్ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులతో కలిసి చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు రెండు రోజులపాటు జరగనున్నాయని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలో 30 సెంటర్లు ఏర్పాటు చేశామని అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ ల పాత్ర కీలకమైనదని ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశామని అదే స్ఫూర్తితో గ్రూప్ 2 పరీక్షను సైతం విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం అభినందనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** అయ్యప్ప స్వాములకు అన్నదానం అభినందనీయమని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు .శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ధర్మశాస్త్ర సేవలు రానున్న రోజులలో కొనసాగించాలని సూచించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ , నాయకులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, సుంకరి రమేష్, సైదులు గౌడ్ ,ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రం శెట్టి ఉపేందర్, తోట నరసయ్య, చీకూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీమా డబ్బులు

# ఇప్పించడంలేదని నిరసన



**కోదాడ/నడిగూడెం, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని లంచం తీసుకొని ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించకుండా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబెల్లి సీఈఓ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపిస్తూ సొసైటీ భవనం ముందు తల్లి ,కుమారులు నిరసనకు దిగిన సంఘటన నడిగూడెం మండలం తెల్లబల్లి సహకార సంఘం ఎదుట చోటు శుక్రవారం చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం సింగారం కు చెందిన బుర్ర పుల్లయ్య తెల్లబల్లి సొసైటీలో సభ్యుడిగా ఉన్నాడు. కాగా పుల్లయ్య కరెంట్ షాక్ తో గుర్రై చనిపోవడంతో పుల్లయ్యకు డబ్బులు వస్తాయని తెలబ ల్లి సీఈవో ప్రభాకర్ రావు పై అధికారులకు డబ్బులు ఇస్తే భీమా మంజూరు అవుతుందని చెప్పి పదివేల రూపాయలు లంచంగా తీసుకున్నాడు అంతేకాక పుల్లయ్య చిన్న కుమారుడి వద్ద కూడా లంచం తీసుకున్నట్లు బాధితులు వాపోయారు. డబ్బులు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సీఈఓ ను సంప్రదిస్తే మీ తండ్రిపై రుణం ఉందని అది కట్టాలని మోసపూరిత మాటలు చెబుతున్నట్లు వాపోయారు. డబ్బులు తీసుకుని ఏళ్లు గడుస్తున్నా భీమా డబ్బులు ఇప్పించకపోవడంతో గత్యంతరం లేక సొసైటీ భవనం ముందు తన తల్లితో కలిసి నిరసనకు దిగినట్లు చెప్పారు ఇప్పటికైనా పై అధికారులు విచారణ జరిపి సీఈఓ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని త ల్లి కుమారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా డిసిఓ కీ ఫిర్యాదు చేసిన ఫలితం లేదని అన్నారు

**డబ్బులు తీసుకోలేదు ఆరోపణలు అవాస్తవం...**

**-తెల్లపల్లి సొసైటీ చైర్మన్, ప్రభాకర్...**

నాపై వారు చేస్తున్న ఆరోపణలు ఆవాస్తవం. నేను డబ్బులు ఆశించలేదు. ఇన్సూరెన్స్ కి సంబంధించిన అమౌంట్ పుల్లయ్య పేరు మీద లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. సొసైటీకి చెల్లించవలసిన రుణం చెల్లించి మిగిలిన పైకం తీసుకుని వెళ్లవలసిందిగా వారికి తెలిపాను. కానీ వారు సొసైటీకి కట్టాల్సిన రుణం ఇప్పుడు కట్టమని మంజూరైన ఇన్సూరెన్స్ అమౌంట్ ఇవ్వాలని కోరారు. సొసైటీ బాకీ కట్టి , ఇన్సూరెన్స్ అమౌంట్ తీసుకెళ్లాలని మాత్రమే వారికి చెప్పాను. కావాలని నాపై ఆరోపణలు చేస్తున్నారు.

## ఘనంగా మహా పడిపూజ



**చౌటుప్పల్,డిసెంబరు13(నినాదం న్యూస్):** దండు మల్కాపుర్ గ్రామం లో శ్రీ ఆకుల ఉప్పలయ్య గురుస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమం సర్వసతీ పుత్రుడు రమణ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .అనంతరం ఉప్పలయ్య గురుస్వామికి దేప శ్యాంసుందర్ ముదిరాజ్ సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్, నెళ్ళికంటి హరిప్రసాద్, పల్లెకాడు దర్శన్, బుర్ర శివ కుమార్ గౌడ్, దౌడి లింగస్వామి, ముదిగొండ మహేష్, మొగిలి మహేందర్ రెడ్డి, బుర్ర స్వామి, బుర్ర బాలరాజ్, పబ్బు వేంకటేష్, నెళ్ళికంటి శ్రీకాంత్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## మొక్కలను, బోరును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చౌటుప్పల్, డిసెంబరు 13(నినాదం న్యూస్):** మొక్కలను, బోరును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు ఆదిరెడ్డి పోలీసులను కోరారు. పీపల్ పహాడ్- అల్లాపురం గ్రామ మద్యన ఉన్న తన వ్యవసాయం బావి భూమి వద్ద మామిడి,బత్తాయి,నిమ్మ,జామ, కొబ్బరి వివిధ చెట్లను గుర్తుతెలియని కొందరు వ్యక్తులు తన మొక్కలు, చెట్లను పీకి పారేశారని, బోర్ ను ధ్వంసం చేశారని తెలిపాడు. దీంతో తనకు 2 నుండి 3 లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగిందని, నింధితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రధాన రహదారిపై బోలాడ్స్ ఫ్లడ్లైట్ల బిగింపు



**చింతపల్లి, డిసెంబర్ 13 ( నినాదం న్యూస్) :** అతివేగంతో వెళ్తున్న వాహనాల వేగం తగ్గించడానికి ప్రధాన రహదారిపై బోలాడ్స్ ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. మండల పరిధిలో హైదరాబాద్ – నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాల వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బోలాడ్స్ ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని నసర్లపల్లి గ్రామం వద్ద శుక్రవారం ఈ లైట్లు బిగించారు. వాహనదారులకు ఈ బోలాడ్స్ ఫ్లైట్ లైట్లు కిలోమీటర్ దూరం నుంచే కనిపిస్తాయని, అందుకు అనుగుణంగా వాహన చోదకులు తమ వాహనాల వేగాన్ని తగ్గించి సురక్షితంగా వెళ్లాలని ఆయన సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**కొమురం భీ ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వద్ద అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం... వాంకిడి మండలంలోని లంజన్ వీర ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమతులు లేకుండా బొలెరో వాహనంలో మహారాష్ట్ర నుండి ఆసిఫాబాద్ వైపు విక్రయించేం దుకు 8 పశువులను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద పశువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో, అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాపారి మొహమ్మద్ మోహిముద్దీన్ అలీ,(26) ఆదే సోనేరావ్ (30) అకిని, వాంకిడి, రియాజ్ ఖురేశి (35) హైదరాబాద్ కు చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను కాగజ్ నగర్ గోషాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# జైల్లో నిర్బంధించిన వారిని విడుదల చేయాలి

- రోడ్డుపై బైటాయించిన రోటిబండ తాండ మహిళలు
- పోలీసులు సర్ధిచెప్పడంతో వెనక్కి తగ్గిన మహిళలు







**కొడంగల్, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** లగచర్ల ఘటనలో నెలరోజుల నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్న రైతులను కేసులు మాఫీ చేసి విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు రోడ్డెక్కిన పరిస్థితి లగచర్ల గేటు దగ్గర చోటుచేసుకుంది. సంగారెడ్డి జైలులో ఉన్న హీర్యానాయక్ కు బుధవారం గుండెపోటు రావడంతో వారి కుటుంబ సభ్యులు, మరియు మిగతా ఖైదీల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హీర్యానాయక్ గుండెపోటు తెలియడంతో జైలులో ఉన్న తమ వారికి కూడా ఇలాగే ఏదైనా జరిగితే మా కుటుంబాలకు దిక్కెవరనీ, జైలులో నిర్బంధించిన అందరినీ భేషరతుగా కేసులు కొట్టివేసి, విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు శుక్రవారం రోడ్డు పైకి వచ్చి ధర్నా చేయడానికి పూనుకున్నారు. విషయాన్ని ముందుగానే పసిగట్టిన పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, కొద్ది రోజులు ఆగితే సమస్య సద్దుమనుగుతుందనీ, అందరికీ న్యాయం జరుగుతుందని, ఇక్కడి మహిళలు రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరవేసి మీకు న్యాయం జరిగేందుకు తమవంతు కృషి చేస్తామని పోలీసులు సర్ధిచెప్పడం తో ధర్నా విరమించుకున్నట్లు అక్కడి మహిళలు తెలిపారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ,కాయకష్టం చేసుకుని కడుపు నింపుకునే మాపై ప్రభుత్వం కక్ష్య గట్టి తమ భర్తలను, కొడుకులను జైల్లో నిర్బందించి, గూడుచెదిరిన పక్షుల వలే చేసిందని వాపోయారు.మేం ఎవరి జోలికి పోలేదని,ఎవరి నుండి ఏం ఆశించలేదనీ,ఎవరి సహకారం మాకవసరం లేదని, ప్రభుత్వం మా భూముల జోలికి రాకుండా, ఎవరు భూములు ఇస్తారో వారివి తీసుకుని తమ కార్యకలాపాలను కొనసాగించాలని అన్నారు.కలో గంజో తాగి తమ పనులు తాము చేసుకుంటున్న తమ భర్త లను, కొడుకులను జైల్లో ఉంచడం వల్ల జైలులో వారు రోగాల బారిన పడుతున్నారనీ, వారు లేకపోవడంతో ఇక్కడ ఆందోళన చెందుతూ మేం రోగాల బారిన పడుతున్నామనీ, ఆవేదన చెందుతున్నారు.

### మా భర్తలకు ఆరోగ్యం బాగాలేదు..

లగచర్ల గ్రామానికి చెందిన తుడుం గోపాల్, నీలి రవి లకు ఆరోగ్యం బాగాలేకుండెననీ, ఆరోగ్యం బాగోలేదని చెప్పినా వినకుండా పోలీసులు తీసుకెళ్లి జైల్లో నిర్బందించారనీ వారి భార్యలు అంటున్నారు. నీలి రవికి కిడ్నీలో రాళ్ళు ఉన్నాయని,ఎలా ఇబ్బంది పడుతున్నారోననీ ఆయన భార్య సువర్ణ దిగులు చెందుతున్నారు. ఆమె ఒక పాప, ఒక బాబు ఉన్నారని, వారు నాన్న కోసం ఏడుస్తున్నారనీ తాను కన్నీరు పెట్టుకుంది. తుడుం గోపాల్‌కు గత పదినెలల క్రితం ఆపరేషన్ అయిందని, ఇంకా మందులు వాడేవాడనీ, పోలీసులు నిర్ధాక్ష్యిణ్ణంగా జైల్లో బందించారనీ, ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉందోననీ, ఇంటి దగ్గర పిల్లలను సాకడం, పొలం పనులు చూసుకోవడం ఇబ్బందికరంగా ఉందని ఆమె అంటున్నారు. ఏది ఏమైనా జైలులో నిర్భంధించిన అందరినీ, కేసులు తొలగించి, జైలు నుంచి విడుదల చేయాలని లగచర్ల, రోటిబండ తాండ మహిళలు ముక్తకంఠంతో చెబుతున్నారు.ప్రభుత్వం తమ భూముల జోలికి రావొద్దనీ విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు



**ఆల్వాల్, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి పల్లకి లో పురవీధుల గుండా ఊరేగించారు.రథోత్సవం బ్రహ్మాండంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు విజయ సారథి ,స్థానిక అర్చకులు ,రఘు పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు ఆలయ సిబ్బంది, వెంకటరెడ్డి, శ్రీకాంత్ స్వామి, సేవకులు వెంకట్రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, శివరామకృష్ణ భక్తులు పాల్గొన్నారు. నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ జాతీయ అధ్యక్షుడు నెల్లి గురుదేవ్ జి ,పి. నాగేశ్వరరావు ,ఏ. శ్రీనివాస్ మూర్తి ,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమము లో పాల్గొన్నారు.

## ఆదర్శ డివిజన్‌గా మచ్చ బొల్లారం

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, డిసెంబర్13 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్‌ను అభివృద్ధితో పాటుగా సమస్యల పరిష్కార దిశగా డివిజన్ ను అన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే దిశగా ముందుకెళ్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ సాయి బృందావన్ కాలనీలో వన మహెూత్సవం లో భాగంగా పార్కులో నీటి వసతి కోసం ఏర్పాటు చేసిన బోర్వెల్ ను ప్రారంభించి కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ ఆర్టికల్చర్ పద్మనాభం ,ఆర్టికల్చర్ అధికారిని ప్రవీణ ,నవీన్. ఆరున్నర లక్షలతో పార్కులో వాకింగ్ పాత్ గ్రీనరీ ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఆహ్లాద కర మైన వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి పరుస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జోగిరాజు ఎల్లారెడ్డి, రఘుపతి రెడ్డి ,కొండల్ రెడ్డి, రాజిరెడ్డి, రామిరెడ్డి, రాఘవ శర్మ, శ్రీనాథ్, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలి



**కొడంగల్, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని, అలాగే ప్రస్తుతం ఉపాధ్యాయులుగా కొనసాగుతున్న వారికి బేసిక్ పే అమలు చేయాలని, ఈ సర్వీసు సంబంధిత విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బొట్లవోని తండా బొంరాస్ పేట్ మండలానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు శరణప్ప మరియు ఉపాధ్యాయ బృందం కోరారు. కొందరు ఉపాధ్యాయులు ఈ ఆశ్రమ పాఠశాలలో 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న ఈ ఉద్యోగం రెగ్యుల రైస్ అవుతుందని ఇతర ఉద్యోగాల అవకాశాలను సైతం వదులుకొని ప్రస్తుత ఉద్యోగం యొక్క సర్వీసు కోల్పోతామని ఇదే ఉద్యోగంలో కొనసాగుతున్నామని తెలియజేశారు. ఈ రకమైన త్యాగాలు చేస్తూ ప్రస్తుత విధి నిర్వహణ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను నిర్లక్ష్యం చేస్తుందని కాబట్టి వారి యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విన్నవించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ బేసిక్ పే చెల్లించి, అమలు జరిపే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి.శివరాజు, మల్లేష్ గుంజ వెంకటయ్య పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

- 50వేల చెక్కును అందజేసిన బద్దుల ప్రవీణ్ యాదవ్
- అభినందనలు తెలియజేసిన సీఐ భూపాల్ శ్రీధర్



**చేవెళ్ల, డిసెంబర్ 13(నినాదం న్యూస్):** నేరాలను నియంత్రించడంలోను వాంఛనీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి సిసి ఫుటేజ్ ఆధారంగా నేరాలను అరికట్టవచ్చని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం బ్లూరే మీడియా సంస్థకు చెందిన బద్దుల ప్రవీణ్ యాదవ్ చేవెళ్ల ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ కు చేవెళ్లలో సీసీ కెమెరాల నిమిత్తం 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. సేవ స్ఫూర్తిని చాటిన ప్రవీణ్ యాదవ్ సిఐ అభినందించారు. చేవెళ్లలో సిసి కెమెరాలు కోసం దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అండ సీఎం రిలీఫ్ ఫండ్



- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య


**చేవెళ్ళ డిసెంబర్13 (నినాదం న్యూస్):** పేదల ఆరోగ్యానికి అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను 80 మంది లబ్ధిదారులకు ఉపనదుల లక్షల 96 వేల రూపాయలను విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదిసార్లు నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు అందజేయడం జరిగింది, ఈ విడుతలో 80 మంది లబ్ధిదారులకు 34 లక్షల 96 వేల రూపాయల విలువ గల చెక్కులను అంత చేయడం జరిగిందన్నారు.



### టాటా మోటార్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్ టయోటా మోటార్స్ వారి ఏర్పాటుచేసిన గ్రామీణ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు, వీరేందర్ రెడ్డి గోను ప్రతాపరెడ్డి ఆగిరెడ్డి సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు మంగలి బాలరాజు మర్పల్లి కృష్ణారెడ్డి ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ భీమయ్య గిరిధర్ రెడ్డి మహేందర్ ముదిరాజ్ షాబాద్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పాషా మండల కార్యదర్శి తరుణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**అల్వాల్, నవంబర్ 13 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని బి.బి.ఆర్. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. కాలనిలో పాత ఎలక్ట్రికల్ పోల్స్ ప్రమాదకరంగా మారాయని, వాటి స్థానంలో కొత్త సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, కృంగిపోయిన డ్రైనేజీ మ్యాన్ హెూల్ కవర్లను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని సి.సి రోడ్లు మంజూరు చేయించాలని కాలని వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ని కోరారు.ఎమ్మెల్యే స్పందన: మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి ఇదివరకే ప్రతిపాదనలు బల్దియా కమిషనర్ కు అందజేశామని, నిధుల కొరతతో ప్రభుత్వం అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మంజూరు చేయడంలో జాప్యం చేస్తుందని, మన నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని కోరుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయానంద్, నర్సింగ్ రావు, దుర్గారావు, విజయ భాస్కర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటింటి సర్వేయర్లకు ట్రైనింగ్ సెషన్



**శంషాబాద్, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు ఇంటింటి సర్వేకు సంబంధించిన శంషాబాద్ ఎంపీడీవో ఆఫీస్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా, ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు సంబంధించి సర్వేయర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్లు ఆప్ ద్వారా చేయవలసిన సర్వేకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయం నందు ట్రైనింగ్ సెషన్ నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని , మండల పంచాయతీ అధికారి ఉషా కిరణ్ పాల్గొన్నారు.

## టైగర్ కేపిటల్ ఉద్యోగస్తులకు రోడ్డు భద్రతపై అవగాహన



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే చట్టరీత్యా నేరమని.. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని.. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత నార్త్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి.శంకర్ రాజు అన్నారు శుక్రవారం పంజాగుట్ట డివిజన్ పరిధిలోని టైగర్ కాపిటల్ ఉద్యోగస్తులకు అవగాహన రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు అవగాహన మేరకు హైదరాబాద్ సిపి సివి ఆనంద్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ పి. విశ్వ ప్రసాద్, రాహుల్ హెగ్డే, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ -1 బి.కే ఐపీఎస్ టైగర్ కేపిటల్ ఎంప్లాయిస్ కు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ.. టైగర్ కేపిటల్ ఎంప్లాయిస్ కు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ముఖ్యంగా మనమందరం ముందుగా మనం తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో టైగర్ కేపిటల్ ఇంచార్జి సతీష్ మరియు 100 టైగర్ కేపిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- చేవెళ్ల ఏసిపి కిషన్



**చేవెళ్ల, డిసెంబర్13 (నినాదం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థి దశ నుంచి క్రీడాల పట్ల ఆసక్తి కనబరిచాలని చేవెళ్ల ఏసిపి కిషన్ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ (ఎఫ్ ఏ బి ఎస్) సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో కేలోస్తావ్ 2.0 ఇంటర్ కాలేజీ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఏసిఫి కిషన్ ముఖ్యధితిగా పాల్గొని ప్రారంభించారు.ఈవెంటులో మొత్తం 12 కాలేజీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలు మానసికఉల్లాసాని పెంపొందిస్తాయని, శారీరక దారుఢ్యానికి పెంపొందిపచేసి ఆలోచన శక్తిని మెరుగుపడతాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలో పాల్గొనడం వలన స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు. ఈ ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ డిసెంబర్ 15 తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సాగర్ గ్రూప్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కెవి శరాజు, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ వివిధ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**మహేశ్వరం, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల ప్రభుత్వప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన 108 అంబులెన్స్ ను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీత, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, ఎంపిడిఓ పద్మావతి,108 శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్, కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటి డైరెక్టర్లు, స్థానికులతో కలసి ఎమ్మెల్యే 108 అంబులెన్స్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఆపద కాలంలో అత్యవసర వైద్య సేవలు పొందడానికి అంబులెన్స్ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి గారు కోరారు. ఈ సందర్భంగా పిహెచ్ సి లో ఖాళీగా వున్న సిబ్బంది వివరాలతో పాటు నెలకొన్న సమస్యలను వైద్యులు, స్థానికులు ఎమ్మెల్యే కు వివరించగా స్పందించిన ఆయన మాడ్గుల పది పడకల పిహెచ్ సి ని 30 పడకల యూపిహెచ్ సి గా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రతిపాధనలు పంపడం జరిగిందని, ఈ విషయాన్ని మరోమారు రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ్మా దృష్టి కి తీసుకెళ్ళి, అవసరమైతే అసెంబ్లీ లో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్ గౌడ్, 108 అంబులెన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ , కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపిపి జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యానికి ప్రాధాన్యత

- తిమ్మాపూర్ మండలవాసులకు చేరువలో 108 అంబులెన్స్ సేవలు
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చిందన్నారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, పోలు రమేశ్, ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎస్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనాన్ని సందర్శించిన విద్యార్థులు



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా డిసెంబర్ 13 రోజున భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 7వతరగతి చదువుతున్న 200 మంది విధ్యార్థులు భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని ప్రత్యక్షంగా చూసి వివిధ రకాల పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాలను కలియ తిరుగుతూ,పొలం దున్నటం, వరి నాటు వేయడం, పంట పొలాలకు నీటిని అందించే విధానాలు అక్కడి రైతులను ఇంటర్వ్యూ విధానంలో అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలో చిన్నారులు స్వయంగా వరి నాట్లు వేసి, పంట పొలాలకు నిరందించి రైతన్న పడే కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనను ఉద్దేశించి పారమిత పాఠశాలల ఛైర్మన్ డా:ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపం అలా మనందరికి అన్నం పెట్టె రైతు యొక్క కష్ట సుఖాలు చిన్నతనం నుండే తెలుసుకొని రైతు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేలా వివరించడం హర్షించదగిన శుభ పరిణామం అని విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులకు మానసికోల్లాసానికి విషయ పరిజ్ఞానానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇట్టి క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత ఉపాధ్యాయులు విధ్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- గ్రంథాలయాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి
- చెన్నూర్ పట్టణంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి అపూర్వ స్వాగతం




**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రంథాలయంలో నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.చెన్నూర్ పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్ధంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు.తనను భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు..నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అరకొర జీతాలు.. అడ్డగోలు చాకిరి

- ఏడు నెలలుగా జీతాలు రాక అవస్థలో ఆర్పీలు
- అసెంబ్లీ ముట్టడికి మెప్మా ఉద్యోగుల పిలుపు
- ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** ప్రభుత్వం ఏ కార్యక్రమం నిర్వహించిన ముందుండి సేవలు అందించేది మెప్మా ఉద్యోగులు ఆర్పీలు. వారికి ప్రభుత్వం ఇచ్చేది 6000 గౌరవ వేతనం కానీ గత ఏడు నెలలుగా వారికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారు. వారి నాణ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి చలో అసెంబ్లీ కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు వివిధ మండలాల నుండి భారీ ఎత్తున ఆర్పీలు మెప్మా ఉద్యోగులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్నారనే సమాచారం తో ముందస్తుగా వారిని పిలిపించి పోలీస్ స్టేషన్ కు తరలించిన జమ్మికుంట పోలీసులు. ఈ సందర్భంగా ఆర్పీలు, మెప్మా ఉద్యోగులు మాట్లాడుతూ, చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆర్పీలు బయలుదేరే సమయంలో ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని వారు తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అనేకమైన కార్యక్రమాలలో తమ ముందు వరుసలో ఉంటామని ఇలా అలాంటి మాకు జీతాలు రాక ఏడు నెలలు కావస్తున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకోకపోవడం బాధగా ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ కు బయలుదేరుతున్న సమయంలో తమను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కనీస జీతం 20,000 ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డ్రెస్ కోడ్ తో పాటు ఐడి కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమపై ప్రత్యేక దృష్టి సారించి తమకు న్యాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా మా పరిస్థితులు ఇలాగే ఉన్నాయని కనీసం మాకు ఇస్తున్న జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోవడంతో కుటుంబాలు ఎలా గడపాలో అర్థం కాక అప్పులు చేసి కుటుంబాలను సాదుకోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన కష్టపడి పని చేసేది మేమే అని అలాంటి మాకు గుర్తింపు లేకపోవడం బాధాకరమని వారు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 20 మంది మెప్మా సిబ్బందితోపాటు ఆర్పీలు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూములకు మోక్షం ఎప్పుడు

- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని వెంటనే అర్హులైన నిజమైన పేదవారికి, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేయాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా పంపిణీ చేయలేకపోయిందని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రేవంత్ సర్కార్ వెంటనే పంపిణీ చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ల పంపిణీ తర్వాతనే ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను చేపట్టాలని పేద మధ్యతరగతి కుటుంబాల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారముల్ల కిరణ్, బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, రాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల బూత్ కమిటీల నియామకం



**జమ్మికుంట, డిసెంబర్13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి, తనుగుల, కోరపల్లి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో బిజెపి పోలింగ్ బూత్ కమిటీలను నియమించినట్లు బిజెపి ఎన్నికల అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో బిజెపి బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశం కోసం చేస్తున్న పనితీరును ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశ అభివృద్ధిని చూసి రాష్ట్రంలో బిజెపి పార్టీలోకి భారీ ఎత్తున యువతీ యువకులు పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. జమ్మికుంట మండలంలో కార్యకర్తలు హుషారుగా పనిచేస్తున్నారని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి, బిజెపి నాయకులు శ్రీరాం శ్యామ్, బిజెపి ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి సభ్యత ఇంచార్జి ఆకుల రాజేందర్ , జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు కార్యకర్తలకు విషం చేశారు. ఈ కార్యక్రమంలో పాపక్కపల్లి 142, శనిగరం తిరుపతి కోరపెల్లి 157 గుడ్ల రాజ్ కుమార్ ,158 దుగ్యాల రవీందర్ 159 బండారి శ్రీనివాస్ వెంకటేశ్వర్ల పల్లె 161 పుట్టాల వెంకటేష్ 162 సుంకిసాల శ్రీధర్ రావు పోలింగ్ బూత్లలో అధ్యక్ష కార్యదర్శులు నియమిస్తూ, నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్లూరు ఈశ్వర్ పుట్టాల మల్లేష్, గిరవీణ రంజిత్, రుద్రవరం శివానంద చారి, రాజు, కుమారు, రెంటల మహేందర్, ఎర్రబెల్లి తిరుపతి పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు

- ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది.. రాష్ట్ర దేశ స్థాయిలో రాణించాలి
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ 2024 బాలుర విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్బాల్ యోగ క్రీడాంశాల్లో టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూలు కొత్తపల్లి లో నిర్వహించారు. ఏడు గ్రామాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.గెలుపొందిన జట్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మెడల్స్, మేమొంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈవో అబ్దుల్ అజీం వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా ఆల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు, ఎల్ వెంకటరమణ, బి శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఈ హరీష్ ,ఎస్ సందీప్ సింగ్ ,రవి, ఇంద్రజిత్ సింగ్ ,లింగన్న మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు గిన్నె లక్ష్మణ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల మోసానికి మరో వ్యాపారి బలి

- ఏఎస్ఐ పేరుతో 90 వేలకు బురిడీ



**వెల్గటూర్, డిసెంబర్13 (నినాదం న్యూస్) :** వెల్గటూర్ మండలంలో సైబర్ నేరగాళ్ల మోసానికి అమాయకులు బలవుతూనే ఉన్నారు.ప్రభుత్వం ఎన్ని సార్లు ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రచారం చేస్తున్నా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రూపంలో అమాయకులను బురిడీ కొట్టిస్తూనే ఉన్నారు.వెల్గటూర్ మండల కేంద్రానికి ఫర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్న బిసవేని హరీష్ అనే యువకుడికి ఏ ఎస్సై పేరుతో ఓ అగంతకుడు కాల్ చేసాడు.నేను ఏ ఎస్సై మాట్లాడుతున్నా నంటూ ఎస్సై కూతురికి ఆరోగ్యం బాగాలేదు అర్జెంట్ గా డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని క్యాష్ ఇస్తానని అన్నాడు.తన దగ్గర అంత డబ్బులు లేవని మరో దూకణ దారుడు బండారి తిరుపతికి ఫోన్ చేసి ఇలా ఏ ఎస్సై కి డబ్బులు కావాలంట ఏమైనా ఉన్నాయా అని వాకబు చేశాడు.ఇంతలోనే ఆ సైబర్ నెరగాడు హరీష్ దగ్గర నంబర్ తీసుకుని తిరుపతికి ఫోన్ చేసాడు.నిజమని నమ్మిన తిరుపతి తనకు తెలిసిన మిత్రుడు కుమ్మరి వెంకటేష్ ద్వారా ఆ అగంతకుడు పంపిన స్కానర్ కి తొంబై వేల రూపాయలు పంపాడు.పంపిన అనంతరం ఆ నెంబర్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది.వెంటనే హరీష్ కు తిరుపతి ఫోన్ చేయగా.. అతనెవరో నాకు కూడా తెలియదు. ఏ ఎస్సై అని చెప్పగానే డబ్బులు ఉన్నాయా అని వాకబు చేశాను అని అన్నాడు.మోసపోయామని గ్రహించిన తిరుపతి స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.హరీష్ చెప్తేనే నమ్మి తన మిత్రునితో డబ్బులు పంపించానని తిరుపతి వాపోతున్నాడు.ముక్కుమొహం తెలియని వారికి ఏ ఎస్సై అని చెప్పగానే అన్ని డబ్బులు పంపించడం నిజంగా హరీష్, తిరుపతిల మూర్కత్వమని పలువురు వ్యాపారస్తులు పేర్కొన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పోలీసుల పేరు చెప్పి ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు అడిగితే స్థానిక పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై ఉమా సాగర్ ప్రజలకు సూచిస్తున్నారు.


## ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది

- సమస్యకు భయపడి ఆత్మహత్య చేసుకోవడం సరికాదు
- ఆత్మహత్య పిరికి చర్య
- మీ తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేయకండి
- ఆత్మహత్యలపై మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల అవగాహన




**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** ఈ మధ్య ఆత్మహత్యలు అనేది కామన్ అయిపోయిందని స్కూల్ కి పోయే పిల్లల నుండి పెద్దల వరకు అతి సాధారణ విషయంగా ఆత్మహత్య విషయం తయారైందని మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీలో విద్యార్థులకు ఆత్మహత్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మహత్యలకు చాల కారణాలు వున్నాయి. ప్రతి కుటుంబములో సమస్యలు ఉంటాయని ఒకరికి ఆర్థిక సమస్యలు ఉంటే మరొకరికి పిల్లలకి చదువులో పరీక్షల ఫలితాల వల్ల బయం, ఉంటుందని వారు తెలిపారు. యుక్త వయసులో ఉన్నవారికి ప్రేమ వైఫల్యాలు ఇలా చాలా ఉంటాయి, వాటిని సాధించుకునే విషయంలో ధైర్యంగా ముందుకు పోవాలని అధైర్యపడి ఆత్మహత్య చేసుకుంటే మీ కుటుంబం వీధిన పడుతుందని కుటుంబ సభ్యుల కు కడుపుకోత కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని వారు తెలిపారు. వీటన్నింటికీ పరిష్కారాలు ఆత్మహత్య మాత్రమే కాదని, ప్రతి ధానికి ఒక పరిష్కారం ఉంటుందని . ఆర్థిక సమస్యలు ఉంటే కొన్ని రోజులు కష్టపడు. అన్నీ రోజులు ఒకలాగే ఉండవు కదా . ఒకవేల అయినా డిప్రెషన్ లో ఉంటె వారికి నేను ఉన్నా అని ధైర్యం ఇవ్వండి ,లేదా 104,108 కి కాల్ చేసి చెప్పండి ఆత్మహత్య అన్నీ సమస్యలకి పరిష్కారాలు కాదు అని వారు సూచించారు. ఆత్మహత్య లాంటి నిర్ణయం తీసుకునే ముందు ఒక్క నిమిషం మీ కుటుంబం గురించి ఆలోచించు నీ పిల్లల గురించి ఆలోచించు . సమాజం ఏం అనుకుంటుందో అని ఆలోచించకు నీకోసం నువ్వు బ్రతుకు . జీవితం ఒక కన్నీటి నది అధి దాటాడానికి ప్రయత్నించు జీవితం ఒక అద్దం లాంటిది మనం నవ్వితే ఇంకా నవ్విస్తుంది ఏడిస్తే ఇంకా ఏడిపిస్తుంది. అంటు విద్యార్థులకు ఆత్మహత్య వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు,కృష్ణవేణి, తేజస్విని, దేవిశ్రీ, కీర్తి, రాధిక, శైలజ తో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ ముఖ చిత్రం ద్వారా రైతులకు అవగాహన



**జమ్మికుంట డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు శుక్రవారం రోజు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఎ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక వద్ద గ్రామ ముఖ చిత్రం ద్వారా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం ద్వారా ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం , సంపద ర్యాంకింగ్, కాలక్రమం, చపాతి పటం,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న అంశాలపై అవగాహనా కలిపించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కె శాస్త్రవేత్తలు మహేష్ , అశోక్ , విష్ణు వ్యవసాయ విద్యార్థినిలు వాసవి, ప్రవళిక,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి, సాత్విక పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి




**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం న్యూస్) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులను బ్రీత్ అనలైజర్ తో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని అది మీకు ఎదురుగా వస్తున్న అవతలి వారికి కూడా ప్రమాదమని తెలిపారు. మద్యం సేవించి ప్రమాదాలకు గురై మృతి చెందిన గాయపడ్డ ఘటనలు మనం ఎన్నో చూద్దామని భవిష్యత్తులో ఎవరు కూడా రోడ్డు ప్రమాదంలో గాయపడకూడదని అలాగే మద్యం సేవించే వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## లయన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :** లైన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో లయన్ పురుమల్ల లలిత - శ్రీనివాస్ పటేల్ ఎంజేప్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పెళ్లి రోజు సందర్భంగా మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు 200 మంది పైగా అవస రార్థులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్,క్లబ్ అధ్యక్షులు లయన్ కాంరెడ్డి నరసింహారెడ్డి,సెక్రటరీ లయన్ బట్టురాజేందర్, క్లబ్ ఉపాధ్య క్షులు లయన్ కాంరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ ర్యాకం లక్ష్మి మోహన్, పటేల్ క్లబ్ డైరెక్టర్ లయన్ రవి కంటి కృష్ణ కిషోర్,లయన్ రంగురాజు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష.. ఆరోగ్య రక్ష

- ఆధ్యాత్మిక చింతనతోనే ఆరోగ్యం
- జోరుగా సాగుతున్న అయ్యప్ప దీక్షలు
- మాలాధారణ వైపు యువత చూపు
- మేలు చేకూర్చే నిష్ట నియమాలు
- ధ్యానంతో చేకూరనున్న మానసిక ప్రశాంత
- ఊరు.. వాడలో మారుమ్రోగుతన్న శరణుఘోష

**భక్తి పారవశ్యం ఆరోగ్యానికి రక్షగా మారుతుంది... ఏడాదిలో కార్తీక మాసంలో ధరించే అయ్యప్ప దీక్షకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుండడంతో నాటి రోజుల్లో అంతంత మాత్రంగానే కనిపించే ఈ అయ్యప్ప దీక్ష నేడు పల్లె నుండి పట్టణం వరకు వ్యాపించి, వాడవాడలా శరణఘోష మారుమ్రోగుతోంది...**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ భూపాలపల్లి,(నినాదం) :**
అయ్యప్ప దీక్ష ప్రతిఏటా శివకేశవులకు ప్రీతికరం పవిత్ర కార్తీక పౌర్ణమితో ప్రారంభమై జనవరి మాసం మకర సంక్రాంతి మెట్ల పూజతో ముగుస్తుంది. కఠిన నియమాలతో ఆచరించే అయ్యప్పదీక్ష ఆధ్యాత్మిక భావాన్నిపెంపోందించడమే కాకుండా ఆరోగ్యాన్ని సైతం పంచుతుంది. దీక్షాకాలంలో నిష్టతో ఒక క్రమపద్ధతిలో జీవనం కొనసాగించడం, నిత్యం దేవుని ధ్యానం చేయడం వల్ల ఎన్నో ఫలితాలుంటాయి. కఠినమైన నియమాలతో అయ్యప్ప స్వాములకు ఎన్నో ఆరోగ్య ఫలితాలు లభిస్తాయి. ఈ క్రమంలోనే అనేక మంది యువత చూపు ఆధ్యాత్మికత వైపు మళ్లుతోంది. నేటి కంప్యూటర్ యుగంలో సైతం యువత మాలలు ధరించి ప్రశాంతత పొందుతున్నారు. మాలధారణ నియమాలను పాటిస్తే ఆరోగ్యకరంగా ఉంటుందని వారు ఆరోగ్య మాలను ఎంచుకుటున్నారు.

**దీక్షకు మూడు రోజుల ముందే..**
అయ్యప్ప మాల ధరించుకోవాలనుకునేవారు మూడు రోజుల ముందు నుంచే దూరలవాట్లకు స్వస్తి పలకాలి. మద్యం, మాంసాహారం స్వీకరించరాదు. గోళ్లు, తల వెంట్రుకలు కత్తిరించు కోవాలి. దీక్ష స్వీకరణకు తల్లిదండ్రులు భార్య అనుమతి తప్పక తీసుకోవాలి.

**దీక్ష స్వీకరించగం ఎలా..**
మాల ధరించే రోజు పాదరక్షలు లేకుండా ఉతికిన నలుపు లేదా నీలి బట్టలు ధరించి సమీపంలోని అయ్యప్ప గుడికి వెళ్ళాలి. తులసి మాలలు వెంట తీసుకెళ్లాలి. ముందుగానే గురుస్వామితో అలంకరణ చేసుకోవాలి. బ్రహ్మదేవుడిని చందనంగా శివుడి విభూది రూపంలో విష్ణుమూర్తిని కుంకుమ రూపంలో నుదుటిపై దిద్దుకోవాలి. ఆరుసార్లు శబరిమలకు వెళ్లి మకరజ్యోతిని దర్శించుకున్న గురువుతో మాల ధరించాలి. మెడలో మాల వేసేటప్పుడు అయ్యప్పను స్మరించాలి. సమీపంలోని గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అమ్మవారి ఆలయాలను దర్శించుకోవాలి.



**దీక్ష స్వీకరించాక..**
మాల ధరించిన వారు మండల దీక్ష(41 రోజులు) పూర్తి చేసుకునేందుకు విడిది సమకూర్చుకోవాలి. ఇంట్లో స్థలం ఉంటే అక్కడే పీఠం పెట్టుకోవచ్చు. లేదంటే సామూహికంగా సన్నిధానం ఏర్పాటు చేసుకోవచ్చు.
సన్నిధానంలో ప్రత్యేక పీఠం ఏర్పాటు చేసి దానిపై నూతన వస్త్రం వేసి బియ్యం పోసి గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వాముల చిత్ర పటాలు ప్రతిష్ఠించాలి. మండల దీక్ష కోసం సంకల్పం తీసుకుని కలశ స్థాపన చేయాలి. ఒకసారి కలశ స్థాపన జరిగిన తర్వాత దీక్ష ముగిసే వరకు కదిలించేందుకు వీలుండదు. రోజు వేకువ జామున చన్నీటి స్నానం చేసి సూర్యోదయంలోపు పూజను ముగించుకోవాలి. సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత మళ్లీ చన్నీటి స్నానం చేసి సంధ్యా పూజకు కూర్చోవాలి. ముందుగా గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామిని కొలిచి అయ్యప్ప పూజలు కొనసాగించాలి. పూజ ముగిశాక హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు కొనసాగించాలి. బిక్ష స్వయంగా వండుకుని తినాలి. పూర్తిగా సాత్విక ఆహారం తీసుకోవాలి. సూర్యుడు నెత్తి మీదకు వచ్చిన సమయంలో బిక్ష చేయాలి. సాయంత్రం పూజ చేశాక అల్పాహారం స్వీకరించాలి. ఆర్థిక స్తోమతను బట్టి స్వాములకు బిక్ష ఏర్పాటు చేసుకోవాలి.

**పాటించాల్సిన నియమాలు..**
రోజు బ్రహ్మ ముహు ర్తంలో చన్నీటి స్నానం చేసి, సూర్యోద యంలోగా పూజ ముగించాలి. తిరిగి సాయంత్రం చన్నీటి స్నానం చేసి సంధ్యా పూజ చేయాలి. బిక్షాటన చేసిన బియ్యంతోనే స్వయంగా వండుకోవాలి. అలా సాధ్యం కాని పరిస్థితుల్లో 41రోజుల పాటు మండల దీక్ష పూర్తయ్యాక ఇరుముడి కట్టుకునే ముందు 5 ఇళ్లలో బిక్షాటన చేయాలి.
మధ్యాహ్నం మూడు గంటల లోపే దీక్ష చేయాలి.
కటిక నేలపై నిద్రించాలి, ఉల్లి వెల్లుల్లి వాడని భోజనం తీసుకోవాలి.
మల విసర్జనకు వెళితే స్నానం చేసి శరణుఘోష చెప్పి హారతి తీసుకోవాలి.
దీక్ష రోజుల్లో మాలను తీసేయవద్దు. రోజు ఒక ఆలయానికి వెళ్లాలి.
శక్తి కొద్దీ ఒక్కసారైనా ఐదుగురు స్వాములకు బిక్ష పెట్టాలి.
హింసాత్మక చర్యలకు దూరంగా ఉండాలి. దుర్భాషలాడవద్దు. అసత్యం పలుకరాదు. హోదా, వయస్సు, పేద ధనిక తేడాలు చూపరాదు. మొదటి సారి మాల ధరించిన వారిని కన్నెస్వామి అని పిలుస్తారు. అయ్యప్ప స్వామికి కన్నెస్వామి అంటే ఎంతో ప్రీతి అని చెబుతారు. అందుకే ప్రతి పూజా కార్యక్రమాల్లో కన్నెస్వామికి ప్రాధాన్యం ఇస్తారు. రెండోసారి మాల ధరిస్తే కత్తి స్వామి, నాలుగోసారి గద స్వామి, ఐదోసారి పేరు స్వామి, ఆరోసారి గురుస్వామిగా పిలుస్తారు. కన్నె, కత్తి, గంట స్వాములకు శబరిమల యాత్రలో ఇరుముడి దించి ఎత్తే అర్హత ఉండదు. వీరంతా గురుస్వామి చేతులమీదు గానే ఇరుముడిని దించి నెత్తిన ఎత్తుకోవాలి.

**పడిపూజ ఇలా..**
దీక్షపరులతో పాటు భక్తులు అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తారు. అరటి కొమ్మలు తీసుకువచ్చి స్వామివారికి కడతారు 18 గుణాలతో పోలి ఉన్న18 మంది దేవతామూర్తులను మెట్ల రూపంలో ఉంచి పూజిస్తారు. మాల ధరించిన స్వామి తల్లిదండ్రులను, పంచభూతాలను పూజించి దేవతామూర్తుల చిత్రపటాలను ప్రతిష్టిస్తారు. కుటుంబ సభ్యులతో మాల ధరించిన స్వామి సంకల్పం చేసి గణపతి పూజతో పడిపూజలు ప్రారంభిస్తారు. గురుస్వామి పడిపూజ నిర్వహిస్తే పూజకు వచ్చిన స్వాములంతా భజన చేస్తారు. భక్తిపారవశ్యంతో 'పేటతుళ్లు' ఆడి భక్తిని చాటుకుంటారు. స్వాములు విధిగా ఆరకు పైగా పడిపూజల్లో పాల్గొనాలని గురుస్వాములు సూచిస్తున్నారు.

**ఇరుముడి..**
దీక్షాకాలం ముగిసిన స్వాములు ఆరు పర్యాయాలు శబరి యాత్రకు వెళ్లి వచ్చిన గురుస్వాములతో ఇరుముడి కట్టించుకోవాలి. నల్లని సంచితో ఇరుముడి ఏర్పాటు చేస్తారు. అందులో మొదటి ముడిని ఇరుముడి అంటారు. ఈ సంచిలో పూజా ద్రవ్యాలను ఉంచుతారు. ఇదే ఇరుముడిలో దేహంగా భావించే టెంకాయను శుభ్రం చేసి అందులో ఆత్మగా భావించే ఆవు నెయ్యిని పోస్తారు. ఇలా నెయ్యితో నిండిన ఆత్మను ఇరుముడిలో కట్టుకుంటారు. ఇంకో పక్క ఉన్న ఇరుముడిని తినేందుకు అవసరమైన పదార్థాలను పెట్టుకుంటారు.

**మాల విరమణ..**
శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనానంతరం దీక్షాపరులు ఇంటికి తిరిగి వచ్చాక మాల విరమణ చేయాలి. ఇంటివద్ద మాతృమూర్తితో మాల తీయించాలి. మాలను మరుసటి ఏడాది కోసం భద్రపరచాలి. కొందరు తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మొక్కు తీర్చుకునేందుకు అక్కడే మాల తీస్తారు.

**చన్నీటి స్నానం..**
అయ్యప్ప మాలధారులు దీక్ష కాలమంతా తెల్లవారు జామునే లేచి చల్లని నీళ్లతో స్నానం చేసి పూజకు ఉపక్రమిస్తారు. చల్లని నీటితో స్నానం చేయడం వల్ల మనసుకు హాయి కలుగుతుంది. అంతే కాకుండా ఏకాగ్రత పెరుగుతుంది. ఆలోచనలతో మెదడులో రాపిడి ఏర్పడి తల వేడెక్కుతుంది. చన్నీటి స్నానం వల్ల ఉష్ణం నుంచి తలకు మంచి ఉపశమనం లభిస్తుంది.

**దీక్షాపరులు మిత ఆహారం..**
దీక్షాపరులు ప్రతిరోజు మితాహారం మాత్రమే తీసుకుంటారు. మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం తీసుకుంటారు. మితాహారం వల్ల శరీరం తేలికగా ఉంటుంది. ఆరోగ్యం బాగుండటంతో పాటు వ్యాధులు దూరం అవుతాయి. దీక్షాపరులు తీసుకునే ఆహారం పూర్తిగా సాత్వికంగా ఉంటుంది. ఈ వంటల్లో వెల్లుల్లి, ఉల్లి, మసాలా దినుసులు ఉపయోగించరు. దీంతో తిన్న ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది.

**పాదరక్షలు లేకుండా..**
మాలధారులు దీక్షాకాలం అంతా పాదరక్షలు ధరించరు. యాత్రలకు వెళ్ళేటప్పుడు యాత్ర అంతా పాదరక్షలు లేకుండానే నడవాల్సి వస్తుంది. భూమికి ఉష్ణోగ్రత ఆయస్కాంతతత్వం ఉంటాయి. పాదాలు నేరుగా భూమిని తాకడం వల్ల స్థితికి తగిన రీతిలో రక్త ప్రసరణ హృదయ స్పందనలు సమకూరుతాయి.

**భూతల శయనం..**
దీక్ష చేపట్టే భక్తులు నిత్యం కఠిన నేలపై నిద్రిస్తుంటారు. భూతల శయనం సుఖాన్ని మనశ్శాంతిని ఇస్తుంది. భూమి మీద కాసేపు పడుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆరోగ్య పరంగా కూడా మేలు చేస్తుంది.

**చల్లని చందనం..**
రెండు కనుబొమ్మల మధ్య మొదటి భాగం యోగ రిత్యా విశిష్టమైనది. పాల భాగంగా పిలిచే ఈ ప్రాంతంలో ఇతరుల దృష్టి కేంద్రీకృతమవుతుంది. కుంకుమ, విబూది, గంధం, చందనంలో ఏదో ఒకటి పెట్టుకోవడం వల్ల ఇతరుల దృష్టి కేంద్రీకృతం కాదు. నాడీ మండలానికి కేంద్రమైన నుదుటి బొట్టు సున్నితమైంది.

**ఆరోగ్యదాయకమైన నల్లని దుస్తులు..**
మాలధారులు నల్లని దుస్తులు ధరించాలని నియమం ఉంది. భక్తులు దీక్షను శీతాకాలంలో వేయాల్సి ఉంటుంది. ఈ దీక్షా కాలంలో చలిని వెంటనే గ్రహించి రక్షణ కల్పించడంలో నల్లని రంగు ఉపయోగకరంగా ఉంటుంది.

### ప్రతిఏటా మాల ధరిస్తా..
**- ఆరేల్లి నరేందర్, గురుస్వామి**



గత 24 సంవత్సరాలుగా ప్రతి ఏటా అయ్యప్ప మాల ధరిస్తున్నాను. మాల ధరించడం వల్ల కోరుకున్న పనులు జరుగుతాయని నమ్మకం. ఒత్తిడిని దూరం చేయవచ్చు. మనశ్శాంతిగా ఉండవచ్చు. మాలధరణ చాలా ఉపయోగపడుతుంది.

### ఏకాగ్రత పెరుగుతుంది..
**- గండి మణికంఠ, కన్నె స్వామి**



దీక్షా నియమాలను చూసి మాల వేయాలనే ఆకాంక్ష పెరిగింది. మాల ధరించడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. కఠిన నియమాలతో మంచి అలవాట్ల వైపు వెళ్లిపోతాం. క్రమశిక్షణ అలవాటవుతుంది. మంచి పనులు కూడా జరుగుతున్నాయి.

### ఆరోగ్యానికి దీక్ష రక్ష..
**- ఓరుగంటి ఐలయ్య, గురుస్వామి**



అయ్యప్ప మాల ధరించడం వల్ల మంచి ఆహారం అలవాటును అలవరచుకుంటాం. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆహారంతో పాటు నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటాం. మాల ధరించడం ఆరోగ్యానికి రక్షణ ఉంటుంది. అందరూ ఒకే వద్ద 41 రోజుల పాటు ఐకమత్యంగా ఉండడం అన్ని పనులు చేసుకోవడం అలవడుతుంది.

---

**నినాదం మార్కెట్ NINADAM MARKET**

# మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోయిందా..?

**- ఈ ట్రిక్స్‌తో వేగంగా పెంచుకోండి..!**

బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి రుణాలు కావాలంటే ముందుగా చూసేది క్రెడిట్ స్కోర్. ఇది బాగుంటేనే రుణాలు సులభతరం అవుతాయి. కానీ చాలా మంది క్రెడిట్ స్కోర్ లేని కారణంగా రుణాలు తిరస్కరిస్తుంటాయి బ్యాంకులు. మరి క్రెడిట్ స్కోర్ తగ్గిపోతే రుణం అందదు. స్కోర్‌ను పెంచుకోవాలంటే ఈ ట్రిక్స్ పాటిస్తే మంచిదంటున్నారు నిపుణులు.. క్రెడిట్ కార్డ్ పరిధిని పెంచడంతో పాటు త్వరగా లోన్ పొందడానికి మంచి క్రెడిట్ స్కోర్ అవసరం. దీనిని స్కోర్ అని కూడా అంటారు. ఇది మూడు అంకెల సంఖ్య. ఇది 300 నుండి 900 వరకు ఉంటుంది. ఇది కస్టమర్ సకాలంలో చెల్లింపు తీరును చూపిస్తుంది. ఇప్పటి వరకు మీ పర్సనల్ లోన్, హోమ్ లోన్, ఆటో లోన్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగం, సకాలంలో లోన్ రీపేమెంట్ మీ స్కోర్ బాగుండేందుకు కారణం. ఈ స్కోర్ మీరు మీ బకాయిలను సకాలంలో చెల్లించడం కోల్పోయారో లేదో చూపుతుంది. ఈ కారకాలన్నీ మీ క్రెడిట్ కార్డ్ స్కోర్‌ను రూపొందించడంలో సహాయపడతాయి. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణించబడుతుంది. బ్యాంకులు తక్కువ స్కోర్లు ఉన్న కస్టమర్లను రిస్క్‌గా పరిగణిస్తాయి. బ్యాంకులు ఎప్పుడైనా డిఫాల్ట్ అవుతాయని భావిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకు క్రెడిట్ కార్డ్ పరిమితిని కూడా చాలా సార్లు తగ్గిస్తుంది. మంచి క్రెడిట్ స్కోర్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది.




**తక్కువ వడ్డీ రుణాలు:**
ఎక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్నవారు తరచుగా తక్కువ వడ్డీ రేట్లతో ఎక్కువ రుణాలను పొందుతారు. ప్రాధాన్య రీపేమెంట్ వ్యవధిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు బీమా కంపెనీలు కూడా క్రెడిట్ స్కోర్‌ల ఆధారంగా ప్రీమియంలను సెట్ చేస్తాయి.

**బీమా ప్రయోజనాలు ఏమిటి?**
అధిక క్రెడిట్ స్కోర్ ఆటో, ఆరోగ్యం లేదా ఇతర బీమా పాలసీలపై ప్రీమియంలను కూడా తగ్గిస్తుంది. ఎందుకంటే బీమా కంపెనీలు ఎక్కువ స్కోర్లు ఉన్న వ్యక్తులను తక్కువ రిస్క్, డిస్కౌంట్ ప్రీమియంలుగా పరిగణిస్తాయి. కొన్నిసార్లు అలాంటి కస్టమర్లు పాలసీపై 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు.

**వినియోగ నిష్పత్తిని గుర్తుంచుకోండి:**
మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే, రుణం పొందే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వారు వడ్డీపై తగ్గింపును కూడా పొందుతారు. ఇది చాలా డబ్బు ఆదా చేస్తుంది. ఉదాహరణకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ాదీ×%) కస్టమర్ సిబిల్ స్కోర్‌ను బట్టి మారుతూ ఉండే రాయితీ ప్రభావవంతమైన వడ్డీ రేట్లతో హోమ్ లోన్ సౌకర్యాలను అందిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించండి.

**క్రెడిట్ స్కోర్ మెరుగుపరచడానికి ఏమి చేయాలి ?**
దీని కోసం సకాలంలో రుణాన్ని చెల్లించండి. మీ కార్డ్ పరిమితిని ఎక్కువగా ఉపయోగించవద్దు. అంటే, వినియోగ నిష్పత్తిని గుర్తుంచుకోండి. కార్డ్ పరిమితిలో 30 శాతం వరకు మాత్రమే ఉపయోగించండి. 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉపయోగం మిమ్మల్ని రిస్క్ జోన్‌లో ఉంచుతుంది. ఈ చిన్న విషయాలపై శ్రద్ధ వహించడం ద్వారా మీరు మీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోవచ్చు.

# యూట్యూబ్ నుంచి అద్భుతమైన ఫీచర్..

**- ఇప్పుడు ఏ భాషలోనైనా..**




తన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లో కొత్త ఫీచర్‌ని జోడించింది. ఇది ఇప్పుడులో వీడియోలను చూడటం, అర్థం చేసుకోవడం మరింత సులభతరం చేస్తుంది. ఈ ఫీచర్ పేరు ఆటో డబ్బింగ్.. యూట్యూబ్ నుంచి అద్భుతమైన ఫీచర్.. ఇప్పుడు ఏ భాషలోనైనా.. టెక్ దిగ్గజం కంపెనీ గూగుల్ తన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌కి కొత్త ఫీచర్‌ను జోడించింది. ఇది ఇప్పుడు యూట్యూబ్‌లో వీడియోలను చూడటం, అర్థం చేసుకోవడం మరింత సులభతరం చేస్తుంది. ఈ ఫీచర్ పేరు ఆటో డబ్బింగ్, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పనిచేస్తుంది. కొత్త ఫీచర్ సహాయంతో ఇప్పుడు ప్రపంచంలోని అనేక భాషల్లో వీడియోలను సులభంగా వీక్షించవచ్చు. ఎలాగో చెప్పుకుందాం. ఈ ఫీచర్ సహాయంతో యూట్యూబ్ వీడియోను స్వయంచాలకంగా అనువదిస్తుంది. అలాగే ఒక భాష నుండి మరొక భాషలోకి డబ్ చేస్తుంది. అంటే మీరు ఒక వీడియోను ఇంగ్లీషులో అప్‌లోడ్ చేసినట్లయితే, అది ఫ్రెంచ్, జర్మన్, హిందీ, ఇండోనేషియా, ఇటాలియన్, జపనీస్, పోర్చుగీస్, స్పానిష్ భాషల్లోకి డబ్ చేయబడుతుంది. అదే సమయంలో మీరు ఈ భాషలలో ఏదైనా వీడియోను అప్‌లోడ్ చేసినట్లయితే, అది ఆంగ్లంలో డబ్ చేయబడుతుంది.

**ఈ ఫీచర్ ఎలా పని చేస్తుంది?**
యూట్యూబ్ వీడియోలను ఒక భాష నుండి మరొక భాషలోకి మార్చడం అనేది కంప్యూటర్ చేసే ఒక రకమైన మ్యాజిక్. యూట్యూబ్‌ఈ ఫీచర్ సాంకేతికత సహాయంతో పని చేస్తుంది. ఈ ఫీచర్ వినియోగదారులకు, ముఖ్యంగా సృష్టికర్తలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించవచ్చు. అయితే, ఈ సాంకేతికత ఇప్పటికీ కొత్తది కాబట్టి కొన్నిసార్లు అనువాదంలో కొన్ని లోపాలు ఉండవచ్చు. కానీ ఈ సాంకేతికత కాలక్రమేణా మెరుగుపడుతుంది.

**ఎలా ఉపయోగించాలి?**
ఈ ఫీచర్ ప్రస్తుతం అందరికీ అందుబాటులో లేదు. అయితే, కంపెనీ దీన్ని విడుదల చేయడం ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ఫీచర్ ఎంపిక చేసిన ఛానెల్‌లకు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ఫీచర్ మీ ఛానెల్‌కు అందుబాటులో ఉంటే మీరు దీన్ని "%ూాఅజుఅషవస ూావఅఅస్త్రం%"లో చూడవచ్చు. మీరు డబ్బింగ్ వీడియోను పోస్ట్ చేసే ముందు దీనిని చూడవచ్చు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం

**మంథని టౌన్ డిసెంబర్ 13 (నినాదం న్యూస్):**
మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మార కార్థం అమెరికాలో టెక్సాస్‌లో నివాసం ఉంటున్న అతని



మనుమరాలు కొత్తూరు నవ్య -విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థు లకు అన్నదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతోసంతోషంగాఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలనిసూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులుశ్రీధర్రావు,ఝాన్సి, రావుల తిరుమల్, తిరుపతి,శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి,డిసెంబర్ 13(నినాదం న్యూస్):**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభు త్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి



సారద్యంలో సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలాన్ని పేదలకు అందించడం జరుగు తుందని అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్ లో పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.72 లక్షల1వెయ్యి 52 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్దిదారులకు రూ.1.54 కోట్ల విలువ గల సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్,మార్కెట్ కమిటీ చైర్మన్లు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో బొడ్రాయి యంత్ర ప్రతిష్ఠ, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనకు తరలిరండి

### -కార్పొరేటర్ బాదె అంజలీ దేవి

**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 13, నినాదం న్యూస్:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 18వ. డివిజన్ అల్లూరు లో గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్న బొడ్రాయి,భూలక్ష్మీ,మహాలక్ష్మి ఉత్సవాలలో భాగంగా 14వ తేదీ న జరిగే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన



కార్యక్రమానికి గ్రామ పరిధి లోని ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని గ్రామదేవతల ఆశీస్సులు పొందాలని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీదేవి తెలిపారు.కాగా ఈ ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 12 ,13 తేదీల్లో జరిగిన విగ్రహాల ఊరేగింపు,జలదివాసం,యాగశాల ప్రవేశం, హెూమం,కుంకుమపూజ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు,అలాగే 14 న జరిగే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కూడా ప్రజలు అందరూ పాల్గొనాలని కార్పొరేటర్ బాదె అంజలీ దేవి కోరారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**గోదావరిఖని డిసెంబర్ 13 (నినాదం న్యూస్):**
ఇటీవల కుక్కలగూడూర్ గ్రామంలో పెరిక కులానికి చెందిన ముగ్గురు యువకులు దురదృష్టవశాత్తూ రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర పెరిక కుల సంఘ మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి, తమ



తెలంగాణ పెరికకుల సంక్షేమ సేవా సమితి సభ్యులతో చర్చించి బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. వారి కుటుంబాలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో తెలంగాణ పెరికకుల సంక్షేమ సేవా సమితి సభ్యులు 51000/- రూపాయలు మరియు కుక్కలగూడూర్ వాస్తవ్యులు ఎన్నారై పోతరాజుల రాధాకిషన్ 10000 వేల రూపాయలు అందించగా ఇట్టి మొత్తాన్ని కందుల సంధ్యారాణి చేతుల మీదుగా, గ్రామంలోని కుల పెద్దలతో కలిసి బాధిత కుటుంబాలకు ఈరోజు అందజేయడం జరిగింది.1. నల్లపు అవినాష్ కుటుంబానికి: 25,000/- 2. బడుగు సాగర్ కుటుంబానికి: 18,000/-3. కుదిరె సాగర్ కుటుంబానికి: 18,000/-ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, రోడ్డుప్రమాదంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు మరణించడం చాలా బాధాకరం అన్నారు. ఈ నష్టంతో వారి కుటుంబాలలో కోలుకోలేని పరిస్థితి ఏర్పడిందని,వారి బతుకులను కొంతవరకు సర్దుకుపోవడానికి ఈ సాయం మద్దతుగా ఉంటుంది అన్నారు.బాధిత కుటుంబాలకి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు.బాధిత కుటుంబాలని ఆదుకొవాలని ముందుకువచ్చిన రాష్ట్ర పెరిక సంఘానికి ఈ సంధర్బంగా కృతఘ్నుతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బోడకుంటి సత్తయ్య,బీయాల విఠల్,బోడకుంట తిరుపతి,గోపు రామయ్య, పత్తిపాక సుధాకర్,బి.జెలెందర్, మల్లయ్య,హరీష్,అంజి,కోడూరి శంకరయ్య,తిరుపతి,అందుగుల మల్లేష్,బొడ్డు మొగిలి,నలిమెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమస్థానంలో గాయత్రి విద్యార్థులు

### -రాష్ట్ర స్థాయికి ఎంపిక

**పెద్దపల్లి, డిసెంబర్13(నినాదం న్యూస్):**
జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గాయత్రీ విద్యానికేత న్ విద్యార్థులు ప్రతమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని గాయత్రీ విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ తెలిపారు.ఈ నెల 11 వ తేదీ నుండి 13



వరకు ఎన్.టి.పి.సి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినిలు నూర్ ఫాతిమా మరియు అమీమా తహరీమ్ లు వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంలో భాగంగా ప్రొడ్యూసింగ్ ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ వేస్ట్ మెటీరియల్ అనే ఉప అంశం పైన చేసిన ప్రయోగం జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రదర్శనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష మరియు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. జిల్లా విద్యాధికారి మాధవి విద్యార్థినీలను అభినందించి వారికి జ్ఞాపిక ప్రదానం చేశారు.పాఠశాల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ మరియు గైడ్ టీచర్స్ సదానందం, శ్రీనివాస్,రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# పట్టణాభివృద్ధే మా ధ్యేయం : ఎమ్మెల్యే

- పట్టణ ప్రజలు సహకరించాలి
- ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,డిసెంబర్ 13(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పట్టణాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. టీఎఫ్ఐడిసి నిధుల ద్వారా ప్రారంభం కానున్న పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మరియు మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కొరకు రూ.30 కోట్ల రూపాయలతో పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు.ఆలాగే 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు మొదలు పెట్టడం జరిగిందని,ముఖ్యమంత్రి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,అందులో భాగంగా 4 ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్కు ఏర్పాటు చేసుకోవడం, మిగతా 11 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, మురికి కాలువలు మరియు ఇతరత్రా పనులను చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రానున్న ఆరు నెలల్లో మరో 45 కోట్ల రూపాయల తో పనులు చేయుటకు అనుమతులు తీసుకోవడం జరిగిందని,పెద్దపల్లి పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు,జెండా చౌరస్తా జెండా నుండి మజీద్ వరకు అలాగే జెండా నుండి సుభాష్ విగ్రహం వరకు 75 లక్షల రూపాయలతో 40 ఫీట్లతో బిటి రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు అందులో భాగంగానే మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ ఏఈ,కౌన్సిలర్లతో కలిసి రోడ్డు వెడల్పు స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు.పెద్దపల్లి పట్టణ ప్రజలకు వారి అనుకూలంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు మరియు మురికి కాలువలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు,గౌరవ కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న,భూతగడ్డ సంపత్,పాగల సోని శ్రీకాంత్,మున్సిపల్ ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,మరియు మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి

- ఇచ్చిన బెల్ట్‌షాప్‌ల మాట ఏమైంది
- తనను దూషించడం కాదు అభివృద్ధిపై ఆలోచన చేయాలి
- ఏడాదిలో అభివృద్ధి చేయలేని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే
- ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్




**మంథని డిసెంబర్ 13 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబు పై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే ఏడాదైనా ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన క్రమంలో ఓ మీడియా అడిగిన ప్రశ్నకు ఎవడు చెప్పాడంటూ సమాధానం ఇచ్చాడని, ఇదేనా చదువుకున్న వ్యక్తి సంస్కారం అని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ చదువురాని నాయకుడి మూలంగా మంథని అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎద్దేవా చేశారని, కానీ ఉన్నత చదువులు చదివాడని గొప్పలు చెప్పే మంథని ఎమ్మెల్యే సంస్కారం గురించి ఆలోచన చేయాలన్నారు. గత 40 ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకుపూర్తిచేయించడం లేదన్నారు. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి : ఆర్జీ-3 జీఎం

**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 13, నినాదం న్యూస్.:**
ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు



రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డి.టి.రావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎవరైతే చట్టాన్ని గౌరవిస్తారో వారికే ఫ్రెండ్లీ పోలీసింగ్

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**పెద్దపల్లి, డిసెంబర్ 23(నినాదం న్యూస్):**
చట్టాన్ని గౌరవించిన వారికి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీ.పీ. శ్రీనివాస్ హెచ్చరించారు.పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్ కు శుక్రవారం పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్స్ లో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్ లలో మార్పులో భాగంగా మానవీయ కోణంతో ఫోర్స్ బెటర్ లైఫ్ అనే నినాదం తో రౌడీ షీటర్స్ లో మార్పు కోసం సీ.పీ.శ్రీనివాస్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.పీ.మాట్లాడుతూ, రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా,గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్భలంతో,ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచుకోకూడదని అన్నారు.కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలని, నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన, ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని,రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి అమ్మిన, కొని సరఫరా చేసిన,అక్రమ రవాణా చేసిన,తాగిన,నిల్వ ఉంచిన, ప్రలోభాలకు గురైనా,భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం,ఆస్తుల ధ్వంసం చేయడం,ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరి కదలికలు,చర్యలు మాకు తెలిసిపోతాయని,భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవతన ఉండాలని, నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి రౌడి షీట్ ఓపెన్ తరువాత నుండి ఎప్పటి వరకు మీ యొక్క ప్రవర్తన కదలికలు తెలుసుకొని రికార్డ్స్ పరిశిలించి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ గారు అన్నారు.

## పల్లె దంత సేవను విజయవంతం చేయండి

### -లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్‌కుమార్

**సుల్తానాబాద్, డిసెంబర్ 13(నినాదం న్యూస్) :**
పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటిసంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.సుల్తా నాబాద్ లయన్స్ క్లబ్,తెలంగాణ డెంటల్ స్టుడెం ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదీ ఆది వారం మండల కేంద్రం లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల కు ఉచిత పల్లె దంత సేవా కార్యక్రమంలో భాగం గా దంత వైద్యంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా లయ న్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మా ట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరానికి మండల పరిసర ప్రాంత ప్రజలు తమ దంత సమస్యల చి కిత్సతో పాటు దంతాల రక్షణ కొరకు అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,టీడిఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణి దిప్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 13 (నినాదం న్యూస్):**
రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వే స్తూ ముందుకు సాగుతుందని సుల్తానాబాద్ వ్య వసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు స్పష్టం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని వ్య వసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్,పాల కమండలి సభ్యులను కార్యదర్శి ప్రమాణ స్వీకా రం చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నా రు.రైతు సంక్షేమమే ధ్యే యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతన్నల కుటుంబాలలో చిరునవ్వులు వెల్ల విరుస్తూన్నాయనిపేర్కొన్నారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 5వందల రూపాయల బోనస్ చెల్లిస్తుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వైస్ చైర్మన్ గణేష్, బక్కయ్య,రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, తిరుమల,లక్ష్మీనారాయణ, నన్ను బాయ్, కందునూరి పోచాలు, పల్ల వాసు, శ్రీకాంత్ తోపాటు కార్యదర్శి ఎన్. మనోహర్,అమిత్,జూపా క స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్ వితరణ



**మంథని టౌన్ డిసెంబర్ 13 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) లో శుక్రవారము విద్యార్థులకు మంథని పీపుల్ బృందం (వాట్సప్ యాప్ (గ్రూప్) ఆధ్వర్యంలో స్పోర్ట్స్ యూనిఫామ్ లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి పై ప్రేమతో, చదువుకున్న పాఠశాల పై మమకారంతో ఈ పాఠశాలకు తమ వంతుగా ఏదైనా చేయాలనే సత్సంకల్పంతో విద్యార్థులకు చేయూత అందిస్తున్నామన్నారు. ఈ గ్రూపు ద్వారా ఎన్నోఆధ్యాత్మిక,సమాజహితానికి సంబంధించిన అనేక కార్యక్రమాలుచేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామడుగు ప్రభాకర్, సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు కె వి ఎల్ ఎన్. హరిబాబు, లోకే మనోహర్ , లోకే శరత్, రామడుగు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్, ఏ రాజేందర్, ఏ మాధురి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య

- కార్మికుల పిల్లలకు విద్యను అందించడమే పోలీస్ ధ్యేయం
- బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన
- పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 13(నినాదం):** ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చీట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ గారు పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సి.పి మాట్లాడుతూ, వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు.వలస కార్మికులు పొట్ట కోటి కోసం స్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీ లలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతో పాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టిల్లో పని చేయడం సరికాదన్నారు. వారికి బంగారు భవిష్యత్తు ఉండాలని యజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని పాఠశాలలు ప్రారంభించామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో ప్రైవేటు పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారని, వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తాం అని సిపి తెలిపారు.విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు.పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు.వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్.,పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ,గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, బసంత్ నగర్ ఎస్సై స్వామి,తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతీ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి - అధికారులకు మంత్రి కొండా సురేఖ దిశానిర్దేశం



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి వచ్చే ఏడాది (2025లో) పుష్క రాలు రానున్న నేపథ్యంలో అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. సర స్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో మంత్రి సురేఖ శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని తన పేషీలో సమీక్ష నిర్వహించారు. గతంలో సరస్వతీ పుష్క రాలకు దాదాపు 30 వేల మంది పుష్కర స్నానం చేశారని... ఈసారి 50 వేల మంది కిపైగా వస్తారని అంచనా వేస్తున్నామని మంత్రికి అధికారులు వివరించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై మంత్రి దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లకు సంబంధించిన నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. 12 రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజులపాటు జరిగే పుష్కరాలను విజయ వంతం చేయాలని అన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండీ ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సేవే మార్గంగా అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా

- రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తా - కనీస వేతన చట్టం అమలుకు కృషి
- ఇండిపెండెంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం న్యూస్):** పట్టభద్రుల ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పట్టభద్రులతో సమావేశమై వారికి ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరిన ఇండిపెండెంట్ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ కోసం 2018 లోనే కేంద్రంతో మాట్లాడి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ సంర క్షణ చట్టాన్ని ప్రైవేటు బిల్లు చేసి ప్రవేశపెట్టినమని అన్నారు.కానీ దీనిని ఎవరు సపోర్ట్ చేయక మరుగున పడిపోయిందని చెప్పుకొచ్చారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై పని చేస్తున్నానని చెప్పారు. పట్టభద్రుల సేవే మార్గంగా అభివృద్ధి ధ్యేయంగా వస్తున్నానని అన్నారు.ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్ పదిలక్షల హెల్త్ కార్డుపై కృషి చేస్తానని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని మిగిలిన ఉన్న కళాశాలలో మొదట సిద్ధంగా ఉన్నా యని రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పచునూరి సురేందర్ ప్రైవేట్ పాఠశాలల యజమానులు బండ శ్రీకాంత్, సంపత్ కుమార్, జయశ్రీ, సదాశ్రీ శ్రీమంతుల, మల్లారెడ్డి, రాజేశ్వర్, సతీష్ ,శిరీష, విమల పాల్గొన్నారు.

# దళారులకు రూపాయి ఇవ్వొద్దు

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- ఒకేరోజు 1.36 కోట్ల చెక్కుల పంపిణీ



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** సంక్షేమ పథకాల అమలులో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో హనుమకొండ మండలానికి సంబంధించిన 106 మందికి రూ.1,06, 12296ల కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అదే విధంగా 75 మంది లబ్దిదారులకు రూ. 2999500 విలువైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి లబ్దిదా రుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నామని అన్నారు. ఒకే రోజు దాదాపు 1 కోటి 36 లక్షల పై చిలుకు చెక్కులను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని సభా ముఖంగా ఎమ్మెల్యే తెలిపారు. గత పదేళ్లలో అప్పులో ఊబిలో నెట్టి




రాష్ట్రాన్ని దివాళా తీశారని నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం : విక్టరీ వెంకటేశ

క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించు కున్నాడు టాలీ వుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంట ర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామ కు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబో తున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామ సిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడు దల కానుంది. ఈ చిత్రం లో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బ్లాక్ డ్రెస్‌లో షామా క్లీవేజ్‌షో!




యే మేరి లైఫ్ హై టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్‌గా కెరీర్ ఆరంభంలో కొన్ని సినిమాలు చేసినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావంను చూపించలేదు. పైగా నటిగా సినిమాలతో కంటే ఈమెకు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఎక్కువ శాతం ఈమె సినిమాలు చేయకుండా సీరియల్స్ చేస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో ఈమెకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా షామా సికిందర్ గురించిన చర్చ జరుగుతూ ఉంటుంది. వయసు పెరిగినా ఈమె అందం తగ్గకుండా మరింత పెరిగిందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. 1998లో ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించి నిర్మించిన ప్రేమ్ ఆగ్గన్‌తో 16 ఏళ్ల వయసులోనే షామా సికిందర్ హిందీ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సినిమాల్లో ఆఫర్ల కోసం చాలానే ప్రయత్నాలు చేసిన షామా సికిందర్ బుల్లి తెర ద్వారా వచ్చిన ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుంది. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా ఎక్కువ గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు, వీడియోలు ఎప్పుడూ వైరల్ అవుతున్నాయి. ఈమెకు బాలీవుడ్ నుంచి చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా వాటిపై ఆసక్తి చూపించకుండా కెరీర్‌లో ముందుకు సాగడం కోసం టీవీ సిరీస్‌లను ఎంపిక చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ముద్దుగుమ్మ షామా సికిందర్ ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలను షేర్ చేసింది. ముఖ్యంగా క్లీవేజ్ షోతో ఈ అమ్మడు చూపు తిప్ప నివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు.

# పాక్‌తో సరిహద్దులో పోరాడి భారత్‌ను గెలిపించాడా..?

## అల్లు అర్జున్ అరెస్టుపై రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్-పాక్ సరిహద్దుల్లో పోరాడి భారత్‌ను గెలిపించి వచ్చాడా? అంటూ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ ఘటనలో ఓ మహిళ చనిపోయిం దని.. ఆమె కొడుకు ప్రాణాలతో పోరాడు తున్నాడని తెలిపాడు. ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా? అంటూ ప్రశ్నించారు. ఘటనపై క్రిమినల్ కేసు నమోదైందని.. కోమాలో నుంచి ఆ బాబు బయటకు వస్తే వాళ్ల అమ్మ కనిపించదన్నారు. సినిమా హీరోది వ్యాపారం.. డబ్బులు పెట్టాడు.. వసూలు చేసుకున్నాడని.. ఇందులో ఇచ్చి పుచ్చుకునేందుకు ఏముంది? అన్నారు. అతనేమైనా భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో పోరాడి ఇండియాను గెలిపించి వచ్చాడా?.. సినిమా చేశాడు.. డబ్బులు సంపాదించాడు? ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ అరెస్ట్ లో మా ప్రమేయం లేదని.. ఘటనలో మహిళ చనిపోయిందని.. కొడుకు జీవన్మరణ సమస్య తో బాధపడుతున్నాడని.. ఆ కుటుంబానికి జరిగిన నష్టానికి ఎవరు బాధ్యులన్నారు. ఫిలింస్టార్, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏమీ ఉండదన్నారు. సైలెంట్‌గా సినిమా చూసి వెళ్తే ఎలాంటి సమస్య ఉండపోయేదన్నారు. కారులోనుంచి బయటకు వచ్చి హడావుడి చేశారు. దాంతో జనం ఒక్కసారిగా ఎగబడడంతో కంట్రోల్ చేయలేకపోయారని.. అర్జున్ మేనమామ చిరంజీవి, పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ కాంగ్రెస్ నేతలేనన్నారు. అల్లు అర్జున్ భార్య కుటుంబం నాకు బంధువులేనని.. హోంశాఖ నావద్ద ఉందని.. ఈ కేసు సంబంధించి రిపోర్ట్ తనకు తెలుసునన్నారు. సినిమా వాళ్లు పైసలు పెట్టారు.. లాభాలు సాధించారు. వాళ్లు దేశం కోసం చేసిందేమీ లేదన్నారు.

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్



బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. దేగ దేగ దేగ.. అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గండ్రగొడ్డళ్లు పట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్టు




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

## గాయపడ్డ జర్నలిస్టుకు మోహన్‌బాబు లేఖ

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆగ్రహించిన జర్నలిస్ట్ సంఘాలు.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనలో గాయపడిన జర్నలిస్ట్‌కు మోహన్‌బాబు ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. కుటుంబ వివాదం ఘర్షణకు దారి తీసినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్ సోదరుడు గాయపడటం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఘటన తర్వాత అనారోగ్యం కారణంగా 48 గంటల పాటు ఆసుపత్రిలో చేరడంతో వెంటనే స్పందించలేకపోయానని వివరణ ఇచ్చారు. ఆ రోజు తన ఇంటిగేటు విగిరిపోయిందని.. దాదాపు 30 నుంచి 50 మంది వ్యక్తులు ఇంట్లోకి చొచ్చుకొచ్చినట్లు వివరించారు. ఆ సమయంలో సహనాన్ని కోల్పోయినట్లు చెప్పారు. పరిస్థితి అదుపు చేసే క్రమంలో జర్నలిస్ట్‌కు గాయమైందని.. ఇది చాలా దురదృష్టకరమన్నారు.

అతడికి, ఆయన కుటుంబానికి కలిగిన బాధకు తాను తీవ్రంగా చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. గాయపడ్డ జర్నలిస్ట్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మోహన్‌బాబు కాంక్షించారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741